RNI-TELTEL/2017/72695

29 ఆగస్టు 2023

# శుభ తెలంగాణ

మంగళవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :175

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## బీఆర్ఎస్ జోలికొస్తే ఒక్కొక్కణ్నీ

# కాల్చి పడేస్తా..

### నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు

### తన ప్రసంగానికి కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుపడుతున్నారని ఆగ్రహం

### కాంగ్రెస్ చెయ్యి ఊడిపోతుందంటూ ఫైర్




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీఆర్ఎస్ జోలికొస్తే ఒక్కొక్కణ్నీ కాల్చి పడేస్తానంటూ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తన ప్రసంగానికి కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డు పడుతున్నారని సహనం కోల్పోయిన ఎమ్మెల్యే బెదిరింపులకు దిగారు. నాగర్‌కర్నూలు జిల్లా తెలకపల్లి మండలంలోని బొప్పల్లిలో ఆదివారం రాత్రి జరిగిన ప్రజాప్రస్థానంలో మర్రి పదేళ్ల యాత్ర కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాతుండగా కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. దీంతో జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలపై కట్టలు తెంచుకున్న ఆగ్రహంతో ఊగిపోయారు. "బీఆర్ఎస్ జోలికొస్తే ఒక్కొక్కన్ని కాల్చి పడేస్తా.. నా జోలికొస్తే మీకే మైనస్" అంటూ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ నాయకులు తనను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తున్నారని, తన క్యాడర్‌కు చెబితే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఒక్కరు కూడా బయట తిరగలేరని హెచ్చరించారు. తాను తలుచుకుంటే కాంగ్రెస్ చెయ్యి ఊడిపోతుందని.. ఆ పార్టీ వారు తన గురించి మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. ఇదిలాఉండగా బొప్పల్లిలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని కూల్చివేశారని రగడ జరిగింది. దీనిపై స్థానిక పోలీసస్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరి యువకులను పోలీసులు పీఎసకు తరలించారు. ఇటు ఎమ్మెల్యే వ్యాఖ్యలు సోమవారం వైరల్ కావడంతో జిల్లాలోని పలు చోట్ల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించారు.

## ఆ రెండింటినీ మార్చే శక్తి

# చదువుకు మాత్రమే ఉంది

### నగరి బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి

- దాన్ని మనస్ఫూర్తిగా నమ్మి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాం
- ప్రతి పిల్లాడిని, పాపను చెయ్యి పట్టుకొని పెద్ద చదువులు చదివిస్తున్నాం
- తద్వారా ఆ కుటుంబాలు పేదరికం నుంచి బయటకు రావాలని అడుగులు వేస్తున్నాం
- జగనన్న విద్యాదీవెన పిల్లల భవిష్యత్ మార్చబోయే పథకం
- ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి సంబంధించి 9,32,235 మంది విద్యార్థులకు లబ్ధి
- 8,44,336 తల్లుల ఖాతాల్లో రూ.రూ. 680.44 కోట్లు జమ చేస్తున్నాం
- విద్యాదీవెన, వసతి దీవెన కింద రూ. 15,600 కోట్ల ఆర్థిక సాయం అందించాం
- విద్యాసంస్థల్లో వసతులు, బోధన బాగాలేకపోతే 1902కు ఫోన్ చెయ్యండి
- విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాం.. కేవలం నాలుగేళ్లలో రూ.69,266 కోట్లు ఖర్చు చేశాం
- ఎంతమంది పిల్లలున్నా బడులకు, కాలేజీలకు పంపించండి.. వారిని మీ అన్న, మీ తమ్ముడి ప్రభుత్వం చదివిస్తుంది
- నాలుగేళ్ల పాలనలో రూ.2.33 లక్షల కోట్లు నేరుగా నా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి చేర్చాం
- గత పాలనకు, మీ బిడ్డ పాలనకు మధ్య తేడా గమనించండి



**చిత్తూరు (శుభ తెలంగాణ):** "నేటి తరం మరో 80 ఏళ్ల పాటు ఆత్మవిశ్వాసంతో ప్రపంచంతో పోటీపడాలంటే వారి ప్రయాణాన్ని, వారి జీవిత ప్రమాణాన్ని ఈ రెండింటినీ మార్చే శక్తి ఒక్క చదువుకు మాత్రమే ఉందని మనస్ఫూర్తిగా నమ్మి పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేస్తున్నాం. ప్రతి పేద కుటుంబం నిన్నటి కంటే నేడు.. నేటి కంటే రేపు.. రేపటి కంటే భవిష్యత్తు బాగుండాలనే సంకల్పంతో నాలుగేళ్ల పాలనలో అనేక కార్యక్రమాలు చేపట్టాం. ప్రతి పిల్లాడిని చెయ్యి పట్టుకొని పెద్ద చదువులు చదివించి.. తద్వారా ఆ కుటుంబాలు పేదరికం నుంచి బయటకు రావాలని అడుగులు వేస్తున్నాం" అని ముఖ్యమంత్రి వైయస్

వివరాలు 2లో..

## దళితులపై కాంగ్రెస్ కపట ప్రేమ

# కనబరుస్తోంది

- కాంగ్రెస్ చేవెళ్ల డిక్లరేషన్‌పై మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మూడు గంటల విద్యుత్తే వస్తుందని వ్యాఖ్య
- మూడోసారి బీఆర్ఎస్ గెలుస్తుందని హరీశ్ ధీమా
- మేనిఫెస్టోలో చెప్పకపోయినా ప్రజలకు ఏం చేయాలో తెలిసిన నేత కేసీఆర్ అన్న హరీశ్



వివరాలు 2లో..



## ఢిల్లీ సాక్షిగా కుట్రల చేయడం మీ మరిదికి అలవాటే

### చంద్రబాబు తీరుపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి ట్వీట్లు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** చంద్రబాబు తన జీవితంలో ఎవ్వరికీ విశ్వసనీయమైన స్నేహితుడు కాలేడన్న కమ్మటి వాస్తవం ఢిల్లీ నుంచి గల్లీ దాకా అందరికీ తెలుసని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో ట్వీట్లు చేశారు. - ఢిల్లీ సాక్షిగా కుట్రల చేయడం మీ మరిది గారికి అలవాటే.

వివరాలు 2లో..

## ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదల..

### ఎన్టీఆర్ పై ప్రశంసలు కురిపించిన రాష్ట్రపతి




ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా నాణెం విడుదల

దేశ చలన చిత్ర రంగం పురోగతిలో ఎన్టీఆర్ పాత్ర కీలకమన్న రాష్ట్రపతి

రాజకీయాల్లో తన ప్రత్యేకతను చాటుకున్నారని ప్రశంస

వివరాలు 2లో..

## కాంగ్రెస్ పార్టీలోకి కోవర్టులను పంపాం..

### బాల్క సుమన్ సంచలన వ్యాఖ్యలు

- కాంగ్రెస్ వాళ్లను ఏమీ అనొద్దని కార్యకర్తలకు బాల్క సుమన్ హితవు
- ఈ విషయాన్ని ఎవరికీ చెప్పొద్దన్న చెన్నూరు ఎమ్మెల్యే
- మైండ్‌గేమ్‌లో భాగమేనని కాంగ్రెస్ మండిపాటు

వివరాలు 2లో..



## షర్మిల పార్టీలో చేరే అంశాన్ని అధిష్ఠానం చూసుకుంటుంది

- సాధ్యమైనంత త్వరగా అభ్యర్థులను ప్రకటిస్తామన్న ఠాక్రే
- కీలక హామీలపై ప్రజలకు గ్యారెంటీ కార్డు ఇస్తామని వెల్లడి
- ప్రతి పార్లమెంట్ పరిధిలో ఇద్దరు బీసీలకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇస్తామని హామీ



వివరాలు 2లో..

# బీఆర్ఎస్ దుకాణ్ బంద్!

### మా డిక్లరేషన్ గుణాత్మక మార్పునకు కన్ఫర్మేషన్..

### అది హామీలు ఇచ్చి మోసం చేయడం లాంటిది కాదు

### మంత్రి కేటీఆర్ ట్వీట్‌కు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కౌంటర్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** 'కేసీఆర్ ఖేల్ ఖతం.. బీఆర్ఎస్ దుకాణ్ బంద్! ప్రస్తుతం యావత్ తెలంగాణ గుండె చప్పుడు ఇదే' అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. చేవెళ్ల సభను కాంగ్రెస్ ఫ్రస్ట్రేషన్ సభగా పేర్కొంటూ మంత్రి కేటీఆర్ చేసిన ట్వీట్‌పై సోమవారం రేవంత్ రెడ్డి స్పందిస్తూ ట్వీట్ చేశారు. తమ డిక్లరేషన్.. దళిత, గిరిజన జీవితాలలో గుణాత్మక మార్పునకు కన్ఫర్మేషన్ అని పేర్కొన్నారు. తమ డిక్లరేషన్.. దళితుడిని తొలి ముఖ్యమంత్రిని చేస్తామని, ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమి ఇస్తామని, గిరిజన రిజర్వేషన్లు 12 శాతానికి పెంచుతామని చెప్పి మోసం చేయడం లాంటిది కాదన్నారు. మద్దతు ధర

వివరాలు 2లో..



# ఆ రెండింటినీ మార్చే శక్తి చదువుకు మాత్రమే ఉంది

జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జగనన్న విద్యా దీవెనతో వందశాతం ఫీజురీయింబర్స్‌మెంట్ అందిస్తూ అక్షరాల 9,32,235 మంది పిల్లలకు మంచి చేస్తూ నేరుగా బటన్ నొక్కి 8,44,336 మంది పిల్లల తల్లుల ఖాతాల్లోకి అక్షరాల రూ.680 కోట్లను నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి జమ చేస్తున్నామని చెప్పారు. నగరిలో అమలు చేస్తున్న ఈ కార్యక్రమంతో విద్యా దీవెన పథకం ద్వారానే అక్షరాల 26,98,728 మంది పిల్లలకు మంచి జరిగిస్తూ 24,53,389 మంది పిల్లల తల్లుల ఖాతాల్లోకి కేవలం ఈ ఒక్క పథకం ద్వారానే అక్షరాల 11,317 కోట్ల రూపాయలు జమ చేశామని చెప్పారు. చిత్తూరు జిల్లా నగరిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మాట్లాడారు.

**సీఎం వైయస్ జగన్ పూర్తి ప్రసంగం..**

దేవుడి దయతో ప్రజలందరి చల్లని దీవెనలతో మరో మంచి కార్యక్రమం నగరి నుంచి శ్రీకారం చుడుతున్నాం. మీ అందరి ఆప్యాయతల మధ్య, చెరగని చిరునవ్వుల మధ్య నిల్చొని, మీ ప్రేమానురాగాల మధ్య మంచి కార్యక్రమం చేయడానికి అవకాశం ఇచ్చిన దేవుడి సదా రుణపడి ఉంటానని తెలియజేస్తున్నాను. ఇక్కడికి వచ్చిన ప్రతి అక్కకు, ప్రతి చెల్లెమ్మకు, ప్రతి సోదరుడికి, ప్రతి స్నేహితుడికి, ప్రతి అవ్వకు, ప్రతి తాతకు ముందుగా రెండు చేతులు జోడించి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

నగరిలో జరుగుతున్న కార్యక్రమం రేపు మన పిల్లల భవిష్యత్తును మార్చబోయే కార్యక్రమం. తల్లిదండ్రుల పేదరికం పిల్లల పెద్ద చదువులకు, వారి భవిష్యత్తుకు అడ్డు రాకూడదనే మంచి మనసుతో పెద్ద చదువులకు అయ్యే పూర్తి ఫీజుల మొత్తాన్ని మనందరి ప్రభుత్వం భరించే ఈ కార్యక్రమమే జగనన్న విద్యా దీవెన అని చెప్పడానికి గర్వపడుతున్నా. వంద శాతం పూర్తి ఫీజును ప్రతి మూడు నెలలకు ఒకసారి, ఆ త్రైమాసికం అయిపోయిన వెంటనే రీయింబర్స్ చేసే కార్యక్రమం. ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు సంబంధించిన ఫీజును పెద్ద చదువులు చదువుతున్న పిల్లల తల్లుల ఖాతాల్లోకి నేరుగా నేడు జమ చేస్తున్నాం.

17%--%20 సంవత్సరాల మధ్యలో ఉన్న నేటి తరం మరో 80 ఏళ్ల పాటు ఆత్మవిశ్వాసంతో ప్రపంచంతో పోటీపడాలంటే వారి ప్రయాణాన్ని, వారి జీవిత ప్రమాణాన్ని మార్చే శక్తి ఒక్క చదువుకు మాత్రమే ఉందని మనస్ఫూర్తిగా నమ్మి పిల్లల చదువుల కోసం వేగంగా అడుగులు వేస్తున్నాం. అలాంటి చదువులు పేదకుటుంబంలోని ప్రతి పిల్లాడికి అందాలని, ఆ తల్లిదండ్రులకు అప్పులపాలయ్యే పరిస్థితి రాకూడదని వందశాతం ఫీజులు తల్లుల అకౌంట్‌లోకి వేసే కార్యక్రమం జగనన్న విద్యా దీవెన, అదే మాదిరిగా ఆ పిల్లల చదువులకు అయ్యే ఖర్చులు మాత్రమే కాదు.. భోజన, వసతి ఖర్చుల కోసం తల్లిదండ్రులు ఇబ్బందులు పడకూడదని జగనన్న వసతి దీవెన పేరుతో ఆ కార్యక్రమాన్ని కూడా చేపట్టాం.

ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ప్రతి ఐటీఐ విద్యార్థికి రూ.10 వేల చొప్పున. పాలిటెక్నిక్ చదువుతున్న పిల్లాడికి రూ.15 వేల చొప్పున, డిగ్రీ, మెడిసిన్, ఇంజినీరింగ్ తదితర కోర్సులు చదువుతున్న పిల్లలకు రూ.20 వేల చొప్పున సంవత్సరానికి రెండు దఫాల్లో ఆ పిల్లల తల్లుల ఖాతాల్లోకి జమ చేస్తున్నాం. జగనన్న వసతి దీవెన పథకంతో ఈ నాలుగేళ్ల కాలంలో అక్షరాల రూ.4,275 కోట్లు ఆ పిల్లల పెద్ద చదువుల కోసం తల్లుల ఖాతాల్లో జమ చేశాం.

జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన కేవలం ఈ రెండే పథకాల ద్వారా పెద్ద చదువులు చదువుతున్న పిల్లలకు తోడుగా ఉంటూ, ఆ కుటుంబాలకు అండగా ఉంటూ ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఇచ్చిన సొమ్ము అక్షరాల రూ.15,600 కోట్లు అని సవినయంగా, సగర్వంగా తెలియజేస్తున్నాను.

ఫీజులు మొత్తం నేరుగా కాలేజీల యాజమాన్యాలకు ఇవ్వకుండా.. పిల్లల తల్లుల ఖాతాల్లోకి జమ చేస్తున్నాం. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆ తల్లిదండ్రులు ఆ కాలేజీలకు వెళ్లి.. పిల్లలు ఎలా చదువుతున్నారని తెలుసుకోవాలి. కాలేజీల్లో విద్యా బోధన, వసతులు బాగాలేకపోతే వాటిపై ఆ కాలేజీల యాజమాన్యాలను ప్రశ్నించే హక్కు.. తల్లిదండ్రులకు ఇస్తూ విద్యా దీవెన సొమ్ము తల్లుల ఖాతాల్లో జమ చేసి వారి ద్వారానే ఫీజులు కట్టించే గొప్ప కార్యక్రమం జరుగుతుంది. డబ్బు వచ్చిన వారం, పది రోజులకు ఆ కాలేజీలకు వెళ్లి పిల్లలు ఎలా చదువుతున్నారో గమనించండి.. వసతులు ఎలా ఉన్నాయి.. బోధన ఎలా చేస్తున్నారో అడగండి.. బోధన, వసతులు సరిగ్గా లేకపోయినా ఆ కాలేజీ యాజమాన్యాలను ప్రశ్నించే హక్కు మీ అన్న మీ చేతుల్లో పెడుతున్నాడని ప్రతి అక్కకు, ప్రతి చెల్లెమ్మకు తెలియజేస్తున్నాను. వసతులు, బోధన బాగోలేకపోయినా, అధిక ఫీజులు డిమాండ్ చేసినా వెంటనే 1902 నంబర్‌కు ఫోన్ చేయండి.. వెంటనే ముఖ్యమంత్రి కార్యాలయం కాలేజీల యాజమాన్యాలతో మాట్లాడి తప్పిదాలు చేయకుండా కట్టడి చేస్తుంది.. యాక్షన్ తీసుకుంటుంది. ఈ అధికారాన్ని నా అక్కచెల్లెమ్మల చేతుల్లో పెట్టి ఫీజులు కట్టించే కార్యక్రమం చేస్తున్నాం. మనందరి ప్రభుత్వం ఏర్పడిన ఈ నాలుగు సంవత్సరాల కాలంలోనే విద్యావిధానంలో ఎంతగా విప్లవాత్మక మార్పులు తెచ్చామో ఈ సందర్భంగా ప్రతి పిల్లాడికి, ప్రతి అక్కచెల్లెమ్మలకు తెలిసి ఉండాలి.

పిల్లల చదువుల మీద ధ్యాస పెట్టిన ప్రభుత్వం మీ అన్న, మీ తమ్ముడి ప్రభుత్వం. పిల్లలను చదువులకు పంపించేందుకు తల్లిదండ్రులను ప్రోత్సహిస్తూ ప్రతి ఏటా రూ.15 వేల చొప్పున అమ్మ ఒడి కార్యక్రమం అమలు చేస్తున్నాం.

ప్రతి సంవత్సరం పిల్లలకు బ్యాగ్, బైలింగ్వెల్ టెక్స్ట్‌బుక్స్, నోట్‌బుక్స్, యూనిఫాం, షూస్, డిక్షనరీ ఇటువంటివి అన్నీ కలిపి విద్యా కానుకగా స్కూల్స్ తెరిచే రోజు ఇచ్చేలా విద్యా కానుక కార్యక్రమం తీసుకువచ్చాం.

స్కూళ్ల రూపురేఖలు సమూలంగా మారుస్తూ, శిథిలావస్థలో ఉన్న స్కూళ్లకు గొప్ప వైభవం తీసుకువచ్చే కార్యక్రమం నాడు%--%నేడుతో అడుగులు వేగంగా వేయిస్తున్నాం.

గవర్నమెంట్ బడుల్లో ఇంగ్లిష్ మీడియం తీసుకువచ్చాం. ప్రతి గవర్నమెంట్ బడిలోనూ బైలింగ్వెల్ టెక్స్ట్‌బుక్స్ తీసుకువచ్చి పిల్లలకు తోడుగా ఉంటూ.. బైజూస్ కంటెంట్ కూడా పిల్లల చదువుల కరికులంలోకి అనుసంధానం చేయడం కూడా ఈ నాలుగేళ్లలో జరిగింది.

మూడో తరగతి నుంచి ఇప్పటికే గవర్నమెంట్ బడుల్లో సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్టును తీసుకువచ్చాం. క్లాస్ రూమ్‌కు ఒక టీచర్‌కు కూడా గతిలేని పరిస్థితుల్లో ఉన్న గత పాలనకు, ఈరోజు సబ్జెక్ట్‌కు టీచర్‌ను ఏర్పాటు చేసిన పరిస్థితి ఈ నాలుగు సంవత్సరాల్లో మీ అన్న, మీ తమ్ముడి పాలనలో జరిగిందని చెప్పడానికి గర్వపడుతున్నా

మూడో తరగతి నుంచే టోఫెల్ ఓరియంటేషన్‌తో బోధన కూడా వచ్చే ఏడాది నుంచి ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. సీబీఎస్ఈ సిలబస్‌తో ప్రారంభించి ఏబీ, ఏజీసీఎస్సీ ఇంటర్నేషనల్ సర్టిఫికెట్ దిశగా కూడా మన గవర్నమెంట్ బడులు వేగంగా అడుగులు వేస్తున్నాయని చెప్పడానికి గర్వపడుతున్నా.

ఇంతకు ముందు ఆంధ్రరాష్ట్రంలో ఎప్పుడూ చూడని విధంగా.. నాడు%--%నేడు పూర్తయిన బడుల్లో 6వ తరగతి నుంచి ప్రతి క్లాస్ రూమ్‌ను డిజిటలైజ్ చేస్తూ ఇంటరాక్టీవ్ ఫ్లాట్ ప్యానల్స్ ప్రతి క్లాస్ రూమ్‌లో ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే 64 వేల క్లాస్ రూమ్‌లకు సంబంధించి 31 వేల క్లాస్ రూమ్స్‌లో ఐఎఫ్‌బీ ప్యానల్స్ ఏర్పాటయ్యాయి. ఈ డిసెంబర్ నాటికి మిగిలిన 33 వేల క్లాస్‌రూమ్స్‌లో ఏర్పాటవుతాయి. ఇలాంటి గొప్ప అడుగు పడింది కూడా మీ అన్న, మీ తమ్ముడి ప్రభుత్వంలోనే అని చెప్పడానికి గర్వపడుతున్నాను.

8వతరగతిలోకి రాగానే ఆ పిల్లాడికి, ప్రతి పాపకు ఆ చదువులను ప్రోత్సహిస్తూ పాఠాలు సులభంగా అర్థమయ్యేలా ఉండాలని తాపత్రయపడుతూ ట్యాబ్స్ ఇచ్చే కార్యక్రమం మొదలుపెట్టింది కూడా ఈ నాలుగు సంవత్సరాల మీ అన్న, మీ తమ్ముడి పరిపాలనలోనే అని చెప్పడానికి సంతోషిస్తున్నాను.

గవర్నమెంట్ బడుల్లో రోజుకో మెనూతో మధ్యాహ్న భోజనం గోరుముద్ద కార్యక్రమంతో విపరీతమైన మార్పులు తీసుకువచ్చాం. ప్రతి పిల్లాడు ఏం తింటున్నాడు.. తినే ఆహారం బాగుందా లేదా అనే ఆలోచన చేస్తున్న ముఖ్యమంత్రి రాష్ట్రంలో చరిత్రలో ఎప్పుడైనా జరిగిందా అంటే అది కేవలం మీ అన్న పరిపాలనలోనే జరుగుతుందని గర్వంగా చెబుతున్నా.

అంగన్‌వాడీ పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం ఇస్తూ వైయస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. స్కూళ్లలో ఆడపిల్లల కోసం స్వేచ్ఛ కార్యక్రమాన్ని తీసుకువచ్చాం.

చదువులను ప్రోత్సహిస్తూ వివాహానికి ముందే కచ్చితంగా ప్రతి ఒక్కరూ పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలనే నిబంధనతో వైయస్ఆర్ కల్యాణమస్తు, షాదీ తోఫాను కూడా ఉన్నత విద్యను మరింత ప్రోత్సహిస్తూ తీసుకువచ్చిన కార్యక్రమాలు..

**పెద్ద చదువుల కోసం..**

ఈ నాలుగు సంవత్సరాల కాలంలో మీ అన్న ప్రభుత్వంలో ఏ రకంగా అడుగులు పడ్డాయో గమనిస్తే..

ప్రతి ఒక్కరూ ఉన్నత విద్య చదవాలి. ప్రతి ఒక్కరూ డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ చదవాలి.. చదువులు మానేసే పరిస్థితి ఉండకూడదని పూర్తి ఫీజురీయింబర్స్‌మెంట్‌తో విద్యా దీవెన తీసుకువచ్చాం. విద్యకు సంబంధించిన ఖర్చు మాత్రమే కాకుండా బోర్డింగ్, లాడ్జింగ్ ఖర్చులు భరిస్తూ వసతి దీవెన పథకం తీసుకువచ్చాం. ఈ రెండే కాకుండా ప్రతి విద్యార్థి చదువుల్లో గొప్ప అడుగులు వేయాలని మొట్టమొదటి సారిగా ప్రపంచంతో పోటీపడుతూ విదేశాల్లో టాప్50 యూనివర్సిటీల్లో 21 ఫ్యాకల్టీస్‌లో దాదాపు 350 కాలేజీల్లో సీటు తెచ్చుకుంటే చాలు ఉన్నత విద్యకు అయ్యే ఖర్చు మొత్తం రూ.1కోటి 25 లక్షల వరకు వారి ఫీజులను సైతం పూర్తిగా చెల్లిస్తున్న ప్రభుత్వం దేశంలో ఏదీ లేదు.. ఒక్క మన రాష్ట్రంలో మీ బిడ్డ ప్రభుత్వంలో తప్ప అని ప్రతి అక్కకు తెలియజేస్తున్నాను.

మన రాష్ట్రంలో పేద పిల్లల కుటుంబాల తలరాతలు మార్చేది కేవలం ఈ కార్యక్రమాల మీదనే. కరికులంలో మార్పులతో అడుగులు వేస్తున్నాం. కరికులంలో మొట్టమొదటిసారిగా ఆన్‌లైన్ వర్టికల్స్ తీసుకువచ్చాం. జాబ్ ఓరియంటెడ్‌గా అడుగులు వేస్తున్నాం. డిగ్రీ చదువుల్లో 10 నెలల ఇంటర్న్‌షిప్ కచ్చితం చేశాం. ఇంతకుముందు ఎప్పుడూ జరగని విధంగా అడుగులు వేస్తున్నాం. కేవలం ఈ పథకాల మీద మీ అన్న, మీ తమ్ముడి ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.69,266 కోట్లు.

రాష్ట్రంలో ప్రతి కుటుంబం నుంచి ఒక ఇంజినీర్, డాక్టర్, కలెక్టర్ వంటి పెద్ద పెద్ద ఉద్యోగాలు తెచ్చుకొని గొప్పగా జీవించే పరిస్థితి రావాలని మనందరి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్నా పర్వాలేదు.. చదువుల కోసం మీరు ఇబ్బందులు పడొద్దు.. పిల్లలను బడులకు, కాలేజీలకు పంపించండి. విద్యా దీవెన, వసతి దీవెన పథకాల్లో ఎలాంటి కత్తిరింపులు లేవు. ప్రతి పిల్లాడిని చదివించే బాధ్యత నాది. తల్లిదండ్రులు అప్పులపాలు కాకుండా ప్రతి పిల్లాడికి విద్యా దీవెన, వసతి దీవెన మీ అన్న, మీ తమ్ముడు ఇచ్చి చదివిస్తాడని ప్రతి అక్కకు, చెల్లెమ్మకు తెలియజేస్తున్నాను. మనందరి ప్రభుత్వం ఇంటింటా ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం అందాలని, ఆర్థిక, సామాజిక, రాజకీయ, జెండర్ పరమైన న్యాయం అందాలని, పిల్లలకు, అవ్వాతాతలకు, అక్కచెల్లెమ్మలకు, రైతులకు, ప్రతి సామాజికవర్గానికి మంచి చేయాలని వేస్తున్నాం. మరోవైపు ఇంటింటికీ, ఏ సామాజికవర్గానికి, ప్రాంతాలకు ఏ మంచీ చేయని గత పాలకుడు ఎంతటి దుర్మార్గాలకు దిగుతున్నాడో నాలుగు మాటలు చెబుతాను. దుర్మార్గమైన ఆలోచనలు చేసే చంద్రబాబు మూడుసార్లు ముఖ్యమంత్రిగా పరిపాలన చేశాడు. 28 సంవత్సరాల క్రితమే ముఖ్యమంత్రి అయ్యాడు.. మరీ చంద్రబాబు పేరు చెబితే కనీసం ఒక్కటంటే ఒక్క మంచి స్కీమ్ అయినా ప్రజలకు గుర్తుకు వస్తుందా అని అడుగుతున్నా.. గత ప్రభుత్వం పేరు చెబితే, మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి పేరు చెబితే ఒక్క మంచి స్కీమ్ కూడా గుర్తుకురాదు.. ఆలోచన చేయండి.. గతానికి, నాలుగు సంవత్సరాల మన పాలనకు తేడా ఏంటో ఆలోచన చేయండి.

చంద్రబాబు ఎలాంటి వ్యక్తో అందరికంటే ప్రజలకు బాగా తెలుసు. చంద్రబాబు మాట ఇస్తే.. ఆ మాటను నిలబెట్టుకున్నాడా..? చంద్రబాబు ఏదైనా వాగ్దానం చేసి నిలబెట్టుకున్నాడా..? ఒక్కసారి ఆలోచన చేయండి.

అధికారం కోసం చంద్రబాబు ఏ గడ్డి అయినా తినడానికి కూడా వెనకాడడు. చివరకు పిల్లనిచ్చిన మామ ఎన్టీ రామారావును వెన్నుపోటు పొడవడానికి ఏమాత్రం వెనుకాడని వ్యక్తి చంద్రబాబు.

సొంత బలం మీద, కొడుకు మీద నమ్మకం లేదు. కాబట్టే దత్తపుత్రుడికి ప్యాకేజీ ఇచ్చి అద్దెకు తెచ్చుకుంటున్నాడు. చంద్రబాబు మనస్తత్వం, రాజకీయ చరిత్ర అంతా వెన్నుపోట్లు, మోసం, అబద్ధాలతో నిండిపోయింది. చంద్రబాబు, కొడుకు, దత్తపుత్రుడు వీరంతా మీటింగ్‌లలో మాట్లాడుతున్నప్పుడు వీరి మాటలు, భాష ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రతి మాటలోనూ కుతంత్రం చేయాలి, రెచ్చగొట్టడం, గొడవలు సృష్టించాలని, తద్వారా శవరాజకీయాలు చేయాలని వీరి మాటల్లో కనిపిస్తున్నాయి. వీరితో పాటు ఎల్లో మీడియా చంద్రబాబును ఏరకంగా మోస్తుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రజలకు ఫలానా మంచి చేశామని చెప్పుకునే గత చరిత్ర ఏదీ లేదు కాబట్టి వీరంతా అబద్ధాలు, కుట్రలు, కుతంత్రాలు, వెన్నుపోట్లు ఇవే జీవితంగా మార్చుకొని రాజకీయాలు చేస్తున్నారు.

చిత్తూరు జిల్లా పుంగనూరు, అంగళ్లలో జరిగిన ఘటన అందరికీ తెలుసు. కార్లలో తుపాకులు పెట్టుకొని మరీ పోలీసులపై రాళ్లు రువ్వారు. క్రరలు ఎత్తారు, బీరు బాటిళ్లతో దాడి చేశారు. పర్మిషన్ ఉన్న దారిలోనే ప్రయాణం చేయండి.. అనుమతి లేని దారులకు వెళ్తే లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుంది.. దయచేసి అనుమతి తీసుకున్న దారుల్లో వెళ్లండి అని చెప్పిన పోలీసులపై క్రరలు, బీరు బాటిళ్లతో దాడి చేశారు. చివరకు ఓ పోలీస్ సోదరుడి కన్ను కూడా పోగొట్టారు. అక్షరాల 47 పోలీసుల మీద దాడి చేశారు. దాడి చేసి, రెచ్చగొట్టి పోలీసులు కాల్పులు జరిపితే శవ రాజకీయాలు చేయాలనే దిక్కుమాలిన ఆలోచన కలిగిన వ్యక్తి ప్రపంచ చరిత్రలో ఎవరైనా ఉన్నారంటే అది కేవలం ఒక్క నారా చంద్రబాబు నాయుడు మాత్రమే.

ఇలాంటి పెద్ద మనిషి ఢిల్లీకి బయల్దేరాడు.. ఢిల్లీలో ఎన్నికల కమిషన్‌ను కలిసి.. రాష్ట్రంలో తనపై హత్యాయత్నం చేయడానికి పోలీసులు యత్నించారని ఫిర్యాదు చేయడానికి వెళ్తున్నాడంట. దొంగ ఓట్లను తానే ఎక్కించుకొని.. అధికార పార్టీపై నెపమోపడానికి ఢిల్లీకి బయల్దేరాడు. ఇలాంటి దారుణమైన అబద్ధాలు, మోసాలు చేయగలిగిన వ్యక్తి ఎవరైనా ఉంటారా..? ఎన్టీఆర్ సీఎం కుర్చీని లాగేసుకున్నాడు.. వెన్నుపోటు పొడిచాడు.. ఎన్టీఆర్ పార్టీని లాగేసుకున్నాడు.. ఎన్టీఆర్ చావుకు కారణం కూడా వీరే అయ్యారు. కానీ, ఇదే వ్యక్తులు, ఇదే దుర్మార్గులు మళ్లీ ఎన్టీఆర్ చనిపోగానే.. ఎన్టీఆర్ శవాన్ని లాక్కొని, ఫొటోలకు దండలు వేస్తారు.. ప్రతి రోజూ దండం పెడుతూ ప్రతిరోజూ ఫొటోలు దిగుతూ తిరుగుతున్నారు. ఎన్టీఆర్ పేరు మీద ఒక కాయిన్ రిలీజ్ చేస్తుంటే.. ఆ కార్యక్రమంలో కూడా నిసిగ్గుగా పాలుపంచుకుంటాడు ఇదే చంద్రబాబు.

చంద్రబాబు రైతులను మాయమాటలతో మోసం చేశాడు. ఎన్నికల వేళ 87,612 కోట్ల రూపాయల రైతుల రుణాలు మాఫీ చేస్తాను అని చెప్పాడు. రుణాలు కట్టకండి.. బ్యాంకుల్లో పెట్టిన బంగారం ఇంటికి రావాలంటే బాబుకు ఓటు వేయండి అని చెప్పి రైతులను నిట్టనిలువునా మోసం చేశాడు. పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలను రుణాలు కట్టొద్దు.. బాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే రుణాలన్నీ తీరుస్తాడని అబద్ధాలు చెప్పి మోసం చేశాడు.

అక్కచెల్లెమ్మలను వంచించడమే కాకుండా వారి తరఫున కడుతున్న సున్నావడ్డీని కూడా ఎగ్గొట్టాడు. బీసీలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను ప్రతి ఎన్నికల ముందు వాగ్దానాలు చేసి నిలువునా దగా చేశాడు. చివరకు పిల్లలను, నిరుద్యోగులనూ వదల్లేదు. జాబు రావాలంటే బాబు రావాలన్నాడు.. జాబు ఇవ్వలేకపోతే ప్రతి ఇంటికి రూ.2 వేల భృతి ఇస్తానన్నాడు.. ఎంతమందికి నెల నెలా నిరుద్యోగ భృతి ఎంతమందికి ఇచ్చాడు..? ప్రతి అడుగులోనూ మోసమే. ఎన్నికలకు ముందు ఇదిగో మ్యానిఫెస్టో అని తీసుకువస్తాడు. ఎన్నికలు అయిపోయిన తరువాత మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేస్తాడు. ఎన్నికల తరువాత మేనిఫెస్టో వెతికితే ఆయన వెబ్‌సైట్‌లో కూడా మేనిఫెస్టో కనిపించకుండా మాయం చేస్తాడు. ఎన్నికల ముందు స్వర్గం అంటాడు.. ఎన్నికల తరువాత ప్రజలకు నరకం చూపించే వ్యక్తి చంద్రబాబు. ఇలాంటి దుర్మార్గమైన వ్యక్తికి.. చెప్పిన ప్రతి మాటను అమలు చేస్తున్న మనందరి ప్రభుత్వానికి తేడా ఎంత ఉందో ఆలోచన చేయండి. మన పార్టీ అధికారంలోకి వచ్చేసరికి రాష్ట్రంలో విపరీతమైన సమస్యలు, అప్పులు ఉన్నాయి. అయినా మీ బిడ్డ వెనకడుగు వేయలేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే వరుసగా రెండు సంవత్సరాలు కోవిడ్ సమస్యలు.. ఖర్చులు పెరిగి, రాబడులు తగ్గాయి. అయినా మీ బిడ్డ కారణాలు చెప్పలేదు. ఎన్నికల మేనిఫెస్టోను బైబిల్, భగవద్గీత, ఖురాన్‌గా భావించాం. సాకులు వెతకాలేదు, కారణాలు చూపి తప్పించుకోవాలనే ఆలోచన చేయలేదు.. ఈ నాలుగు సంవత్సరాల కాలంలోనే నా అక్కచెల్లెమ్మలు బాగుండాలనే తపన, తాపత్రయంతో నేరుగా మీ బిడ్డ బటన్ నొక్కుతున్నాడు.. రూ.2.33 లక్షల కోట్లు నేరుగా నా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి చేర్చాం. ఎక్కడా లంచాలు లేవు, వివక్ష లేదు. అదే రాష్ట్రం, అదే ప్రభుత్వం, అదే బడ్జెట్.. మారిందల్లా కేవలం ముఖ్యమంత్రి మాత్రమే. అదే రాష్ట్రం, అదే బడ్జెట్.. గతంలో చేసిన అప్పుల గ్రోత్ కంటే మీ బిడ్డ హయాంలో తక్కువ. మరి మీ బిడ్డ ఎందుకు చేయగలుగుతున్నాడు.. అప్పట్లో చంద్రబాబు అనే వ్యక్తి ఎందుకు చేయలేకపోయాడు. అప్పటికి, ఇప్పటికి తేడా ఏంటంటే.. అప్పట్లో పాలన దోచుకో, పంచుకో, తినుకో.. ఈనాడుకు ఇంత, ఆంధ్రజ్యోతికి ఇంత, టీవీ5కి ఇంత, దత్తపుత్రుడికి కాసింత, చంద్రబాబుకు మిగిలినదంతా.. జన్మభూమి కమిటీలతో మొదలుపెడితే ప్రతి అడుగులోనూ దోచుకోవడం, పంచుకోవడం, తినుకోవడమే ఆ ఐదు సంవత్సరాల చంద్రబాబు పాలనలో చూశారు.

## ఢిల్లీ సాక్షిగా కుట్రల చేయడం మీ మరిదికి అలవాటే

- మొదటి పేజి తరువాయి

కానీ ఈసారి మిమ్మల్నీ తీసుకెళ్లి అమ్మేసే ప్రయత్నం చేస్తున్నారు చూడండి.. అదీ హైలైట్. చంద్రబాబు జీవితంలో ఎవ్వరికీ విశ్వసనీయమైన స్నేహితుడు కాలేదన్న కమ్మటి వాస్తవం ఢిల్లీ నుంచి గల్లీ దాకా అందరికీ తెలుసు. ఇంతకంటే ఆధారం కావాలా? చిన్నమ్మా! పురంధేశ్వరి! పతీసమేతంగా మరిదిని తీసుకెళ్లి మీ పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా గారికి ఇష్టం లేకపోయినా బలవంతంగా ఏదో చెప్పే ప్రయత్నం. బీజేపీకి తెలీదా, మీరంతా ఒకటే అని. అందుకేకదా దొంగ చేతికే తాళం ఇచ్చింది! అని ఎంపీ విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.

## బీఆర్ఎస్ దుకాణ్ బంద్!

- మొదటి పేజి తరువాయి

అడిగినందుకు గిరిజన రైతులకు బేడీలు వేసి అవమానించడం, నేరెళ్ల ఇసుక దోపిడీని ప్రశ్నించినందుకు దళిత, బీసీ బిడ్డలపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం, అసైన్డ్ భూములను లాక్కుని రియల్ మాఫియాకు అమ్ముకోవడం, దళిత మహిళ మరియమ్మను లాకప్ డెత్ చేయించడం లాంటిది కూడా కాదన్నారు. ఒకే కుటుంబంలో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చి ఒక్క మాదిగకు కూడా మంత్రి పదవి ఇవ్వకపోవడం, దళితబంధు పథకంలో 30 శాతం కమీషన్లకు కక్కుర్తిపడడం లాంటిదీ కాదన్నారు. కాగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దళిత, గిరిజన డిక్లరేషన్‌ను అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రేవంత్ నివాసంలో ఆయన సమక్షంలో సోమవారం నాగర్ కర్నూలు, అచ్చంపేట నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పలువురు కాంగ్రెసలో చేరారు. పాలమూరు ప్రజలు జెండాలను, ఎజెండాలను పక్కనబెట్టి కాంగ్రెసను గెలిపించాలని రేవంత్ కోరారు. పాలమూరు జిల్లా ప్రజలు 14కు 14 సీట్లు గెలిపిస్తే రాష్ట్రంలో 100 సీట్లు గెలిపించే బాధ్యతను తాము తీసుకుంటామన్నారు. బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలు, కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పాలమూరు జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తుందని హామీ ఇచ్చారు. కాగా, చేవేళ్ల సభలో కాంగ్రెస్ ప్రకటించిన దళిత, గిరిజన డిక్లరేషన్‌తో బీఆర్ఎస్ బెంబేలెత్తిపోతోందని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎందుకు ఈ డిక్లరేషన్‌ను వ్యతిరేకిస్తోందో వారికే తెలియాలన్నారు.

## ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదల.. ఎన్టీఆర్ పై ప్రశంసలు కురిపించిన రాష్ట్రపతి

**హైదరాబాద్** :దివంగత ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా రూ. 100 విలువైన ఎన్టీఆర్ చిత్రంతో ఉన్న స్మారక నాణేన్ని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విడుదల చేశారు. రాష్ట్రపతి భవన్ లోని సాంస్కృతిక కేంద్రంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ.. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా ఆయనకు నివాళి అర్పిస్తున్నానని చెప్పారు. భారత చలనచిత్ర రంగం పురోగతిలో ఎన్టీఆర్ పాత్ర అత్యంత కీలకమని చెప్పారు. కృష్ణుడు, రాముడు వంటి పాత్రలతో ఆయన ప్రజల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. దేవుళ్ల రూపాలను ప్రజలు ఎన్టీఆర్ లో చూసుకున్నారని అన్నారు. రాజకీయాల్లో సైతం ఎన్టీఆర్ ప్రత్యేకతను చాటుకున్నారని చెప్పారు. పేద ప్రజల ఉన్నతి కోసం ఆయన తపించారని తెలిపారు. సామాజిక న్యాయం కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి టీడీపీ అధినేత చంద్రబాబు సహా ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

## షర్మిల పార్టీలో చేరే అంశాన్ని అధిష్ఠానం చూసుకుంటుంది

**హైదరాబాద్** :వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురా లు షర్మిల తమ పార్టీలో చేరే అంశాన్ని అధిష్ఠానం చూసుకుం టుందని కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మాణిక్ రావు ఠాక్రే అన్నారు. సోమవారం మీడియాతో మా ట్లాడుతూ... తాము వీలైనంత త్వరగా అసెంబ్లీ ఎన్నికల కోసం అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు. కీలక హామీలపై ప్రజలకు గ్యారెంటీ కార్డు ఇస్తామన్నారు. ప్రతి ఇంటికి గ్యారెంటీ కార్డు తీసుకు వెళ్తామన్నారు. ప్రతి పార్లమెంట్ పరిధిలో ఇద్దరు బీసీలకు తాము ఎమ్మెల్యే టికెట్ ఇస్తామన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ గ్రాఫ్ రోజురోజుకు పడిపోతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీదే అధికారమని ధీమా వ్యక్తం చేశారు.కాగా, కాంగ్రెస్ ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ రేపు సాయంత్రం నాలుగు గంటలకు భేటీ కానుంది. ఇటీవలి వరకు పోటీ చేసే ఆశావహుల దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే. ఈ జాబితాను పరిశీలించి అభ్యర్థులను ఖరారు చేసే దిశగా అడుగులు వేయనుంది. సర్వేల ఆధారంగా, సామాజిక కోణం ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయనుంది. అభ్యర్థుల జాబితాను పరిశీలించి, స్క్రీనింగ్ కమిటీకి సిఫార్సు చేస్తుంది. సెప్టెంబర్ మూడో వారంలో అభ్యర్థుల ప్రకటన ఉండవచ్చునని తెలుస్తోంది.

## దళితులపై కాంగ్రెస్ కపట ప్రేమ కనబరుస్తోంది

హైదరాబాద్ :కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై మంత్రి హరీశ్ రావు స్పందించారు. ఈ డిక్లరేషన్‌కు అసలు విలువే లేదన్నారు. దళితులపై కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ కనబరుస్తోందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మూడు గంటల విద్యుత్ మాత్రమే వస్తుందన్నారు. కాంగ్రెస్ ఉచిత కరెంట్ ఇస్తామని ఉత్త కరెంట్ అమలు చేశారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఎక్కడకు వెళ్లినా మళ్లీ గెలిచేది బీఆర్ఎస్ అని చెబుతున్నారన్నారు. ఎవరు ఎన్ని ట్రిక్కులు చేసినా బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయమని చెప్పారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అభిలష్ రెడ్డి, ఇతర నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... అసాధ్యమన్న తెలంగాణను కేసీఆర్ సాధించి చూపించారన్నారు. రైతు బంధు, రైతు బీమా సహా అనేక పథకాలు అమలు చేశారన్నారు. నాగర్ కర్నూలుకు మెడికల్ కాలేజీ వస్తుందని కలలో కూడా అనుకోలేదని, ఒక్క ఉమ్మడి పాలమూరు జిల్లాకే ఐదు మెడికల్ కాలేజీలు వచ్చాయన్నారు. కల్వకుర్తి ప్రాజెక్టుకు కాంగ్రెస్ కొబ్బరికాయలు కొడితే తెలుగుదేశం వాళు మొక్కలు నాటారని, కానీ నీళ్లు మాత్రం రాలేదన్నారు.ప్రాజెక్టులు పూర్తి చేసి నీళ్లిచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే అన్నారు. కల్వకుర్తికి వంద పడకల ఆసుపత్రి బీఆర్ఎస్ వల్లే వచ్చిందన్నారు. కాంగ్రెస్ వాళ్ల డిక్లరేషన్ ఉత్తిత్తిదే అన్నారు. కర్ణాటకలో గెలిచిన కాంగ్రెస్ హామీలు నెరవేర్చడం లేదన్నారు. ఇక్కడ ఎలాగూ అధికారంలోకి రామని తెలిసి ఇష్టారీతిన హామీలు ఇస్తున్నారని విమర్శించారు. మేనిఫెస్టోలో చెప్పకపోయినప్పటికీ ప్రజలకు ఏం చేయాలో తెలిసిన నాయకుడు కేసీఆర్ అన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి కోవర్టులను పంపాం..

బీఆర్ఎస్ చెన్నూరు ఎమ్మెల్యే బాల్కసుమన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాళ్లు మనోళ్లేనని, ఆ పార్టీలో మన కోవర్టులు ఉన్నారని, కాబట్టి వారినేమీ అనొద్దని కార్యకర్తలకు హితవు పలికారు. పార్టీ అధిష్ఠానం తనకు చెన్నూరు టికెట్ కేటాయించడంపై నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో తనపై పోటీ చేసిన పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ బీఆర్ఎస్‌లోకి వచ్చారని, మిగతా వాళ్లు కూడా వస్తారని, అందరూ మనోళ్లేనని అన్నారు. అసలు విషయం ఏంటంటే.. మనమే కొందరిని పార్టీలోకి పంపించామని, ఈ విషయాన్ని బయట చెప్పొద్దని కోరారు. బాల్క సుమన్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. మైండ్‌గేమ్‌లో భాగంగానే ఆయనీ వ్యాఖ్యలు చేసి ఉంటారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాల్క సుమన్ వ్యాఖ్యలు సొంత పార్టీలోనూ చర్చనీయాంశమయ్యాయి.

# బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల త్యాగ స్ఫూర్తి తో -కేంద్ర ప్రభుత్వలి

● విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాడుదాం.




**శుభ తెలంగాణ :**వామపక్ష పార్టీల రాష్ట్ర సదస్సు పిలుపు. ది 28-8-2023 రోజున విద్యుత్ అమరవీరుల 23వ వర్ధంతి సభ మరియు కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా 7 వామపక్ష,కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగింది. తొలుత 7 వామపక్ష,కమ్యూనిస్టు పార్టీల రాష్ట్ర నాయకులు గాదగోని రవి, గుర్రం విజయ్ కుమార్, చలపతిరావు,మురాహరి, జానకి రాములు, ప్రసాద్,
ప్రసాదన్న గారలు బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల స్తూపం నకు కార్యకర్తల నినాదాలతో పూలమాలవేసి జోహార్లు అర్పించారు.
అనంతరం ప్రెస్ క్లబ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి సదస్సు జరిగింది.
ఈ సదస్సు కు యస్ యు సి ఐ(సి) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మురాహరి గారు అధ్యక్షత వహించారు. ప్రారంభం లో విద్యుత్ అమరవీరులు విష్ణువర్ధన్, బాలస్వామి, రామకృష్ణ లకు సదస్సు జోహార్లు అర్పించి సంతాపం తెలిపింది.
ఈ సదస్సులో సిపిఐయం యల్(న్యూ డెమోక్రసీ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ చలపతిరావు గారు మాట్లాడుతూ పేదవానికి ఉపయోగపడే విద్యుత్ రంగంలో లో కార్పోరేట్ సంపన్న వర్గాలకు చౌరబెట్టె లక్ష్యం తో కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం కరోనా కష్టకాలంలో విద్యుత్ సంస్కరణల చట్టాన్ని తెచ్చింది. రైతాంగ ఉద్యమం ప్రతిఘటన తో తాత్కాలికంగా వెనుక కు వెళ్ళిన కేంద్ర ప్రభుత్వం తిరిగి విద్యుత్ సంస్కరణలు చట్టం తెచ్చి రాష్ట్రాల చేతిలో నుంచి దాన్ని లాగేసుకుని ప్రజలకు ఏ మాత్రం విద్యుత్ అందుబాటులో లేకుండా చేయాలని కుట్ర చేస్తున్నారని దీనికి వ్యతిరేకంగా 7 వామపక్ష పార్టీలు జరుపుతున్న ఈ సదస్సు స్ఫూర్తి తో భవిష్యత్ లో ప్రజా ఉద్యమాలు నిర్మాణం చేస్తామని అన్నారు.యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి సదస్సు లో తీర్మానం ప్రవేశపెట్టి మాట్లాడుతూ..విద్యుత్ రంగం ప్రైవేటీకరణ ఆపాలని, ప్రీ పెయిడ్ మీటర్లు పెట్టె యోచన మానుకోవాలి అని, 100 యూనిట్లు విద్యుత్ వాడుకొనే వారందరికీ ఉచిత విద్యుత్ అందించాలని అన్నారు. బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల త్యాగ ఫలం నాడు కాంగ్రెస్ ఉపయోగించుకొని అధికారంలోకి వచ్చింది అని, ముదిగొండ లో జానెడు జాగా కోసం పోరాడితే 6 ని దారుణంగా కాల్చి చంపింది అని ఈ దోపిడీ పాలకవర్గం తమ అధికారం కోసం అవకాశం తో వ్యవహరిస్తారని నాణానికి బొమ్మ బొరుసు లాంటి దోపిడీ పాలకవర్గం కు వ్యతిరేకంగా ప్రజా పోరాటాల నిర్మాణం చేయడమే ఏకైక మార్గం అన్నారు. ఇంకా ఈ సదస్సులో సిపిఐ(యం యల్) రాష్ట్ర కార్యదర్శి ప్రాసాదన్న , ఆర్ యస్ పి రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు , ఫార్వర్డ్ బ్లాక్ అధ్యక్షులు ప్రసాద్ గారలు ప్రసంగించారు.సభా అధ్యక్షులు యస్ యు సి ఐ(సి) రాష్ట్ర కార్యదర్శి మురాహరి గారు తీర్మాణం ఆమోదానికి పెట్టి వందన సమర్పణ చేసారు.
వామపక్ష పార్టీల నాయకులు వనం సుధాకర్, కుంభం సుకన్య, తేజ,భరత్,హేమలత,ఆఫీఫ్, వల్లబ్ దాస్ కుమార్,వి తుకారం నాయక్,బి.పురుషోత్తం, ఎర్ర రాజేష్,గాదే మల్లేష్,తాండ్ర కళావతి తదితరులు పాల్గొన్నారు.
వామపక్ష,కమ్యూనిస్టు పార్టీల తరపున

# దోర్నకల్ నియోజవర్గం అభివృద్ధి భూపాల్ నాయక్ తోనే సాధ్యం



**దోర్నకల్ ఆగస్టు 28 శుభ తెలంగాణ :**కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గం నుండి ప్రజల పూర్తి మద్దతుతో టికెట్ ఆశిస్తున్న ననావత్ భూపాల్ నాయక్ సోమవారం నియోజకవర్గ స్థాయిలో అసెంబ్లీ ఎన్నికల కోసం యువజన వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది.ప్రతి గ్రామంలో సమస్యలు, విద్య,వైద్య,ఉపాధి రంగాలలో తాను చేసే కృషి, దానిపై ప్రజలకు అవగాహన కలిపించే దిశగా శిక్షణ కోసం, మానవ వనరుల అభివృద్ధి , కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఎన్నికల ప్రణాళికలు, భూపాల్ నాయక్ కాంగ్రెస్ అభ్యర్థిగా పూర్తి స్థాయి ప్రజాదరణతో ముందుకు సాగడం పై సమీక్ష కార్యక్రమం రూపొందించారు.సుమారు వెయ్యి మంది యువతీ, యువకులతో జరిగిన ఈ కార్యక్రమంలో బీద బడుగు బలహీన వర్గాల ఉన్నతికి తన నిర్విరామ కృషి, రైతే రాజు అనే నినాదాన్ని ప్రజల్లోకి గట్టిగా తీసుకెళ్ళాలనే ఉద్దేశ్యాలను భూపాల్ నాయక్ వివరించారు.

## కల్వకుర్తి గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

● కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన
● చింతలపల్లి ఉప సర్పంచ్ ఆయిల్ మహేష్ గౌడ్



**ఆమనగల్, రంగారెడ్డి శుభ తెలంగాణ :**మరోసారి కల్వకుర్తి గడ్డపై పై జైపాల్ యాదవ్ గెలుపు ఖాయం అని చింతలపల్లి ఉప సర్పంచ్ ఆయిల్ మహేష్ గౌడ్ అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం పట్ల ఆయిల్ మహేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ తొలి జాబితా ప్రకటించిన దాంట్లో కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేరు ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం జైపాల్ యాదవ్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గెలిపిస్తాయని ఆయన అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో జైపాల్ యాదవ్ ని కార్యకర్తలు నాయకులు సమిష్టిగా గెలిపించుకుంటామని మహేష్ గౌడ్ అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా జైపాల్ యాదవ్ పేరు ప్రకటించడం పట్ల కెసిఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ములుగు జిల్లాలో క్షేత్రస్థాయి సమావేశం

● పాల్గొన్న మంత్రులు, ప్రజా జప్రతినిదులు

**శుభ తెలంగాణ :**ములుగు జిల్లాలోని లీలా గార్డెన్ లో నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి లు కలిసి క్షేత్రస్థాయి సమావేశం నిర్వహించారు. మరణించిన ములుగు జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్ చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఇదే సమయంలో వారి కుటుంబానికి సిఎం కెసిఆర్ అందచేసిన కోటి న్నర రూపాయల చెక్కులను వారికుటుంబానికి అందచేశారు.

**మంత్రి ఎర్రబెల్లి కామెంట్స్**

- బిజెపి బోగస్ పార్టీ... కాంగ్రెస్ కథ ముగిసింది.
- ఆ పార్టీలను నమ్ముకుంటే నట్టేట మునిగినట్లే!
- రాష్ట్రంలో, దేశంలో భవిష్యత్తు బిఆర్ ఎస్ పార్టీదే
- ములుగు లో పాగా వేసేది మనమే!
- మంచి మెజార్టీతో విజయం తథ్యం
- సిఎం కెసిఆర్ మనదే గెలపన్న దీమాతో ఉన్నారు
- కష్ట పడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తంపు, గౌరవం ఉంటుంది.
- ములుగు ను జిల్లా చేసినం, అన్ని విధాలుగా అభివృద్ధి చేసినం
- పోడు పట్టాలు ఇచ్చినం...ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాలను అంద చేసినం
- ఇంత అభివృద్ధి గతంలో ఎక్కడైనా, ఎప్పుడైనా జరిగిందా
- ఇవ్వాళ మాట్లాడుతున్న కాంగ్రెస్, బిజెపిలు వారు పాలిస్తున్న రాష్ట్రాల్లో ఏం చేశారో ప్రజలకు చెప్పాలి.
- మన రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలు మరే రాష్ట్రంలోనూ లేవు
- కాంగ్రెస్, బిజెపిలకు ప్రజల పట్లచిత్త శుద్ధి ఉంటే, ఈ పథకాలను ఎందుకు అమలు చేయడం లేదు.
- ఆ రెండు పార్టీలకు విజన్ లేదు... విషయం లేదు
- అందుకే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు
- ఎస్టీల్లో వర్గీకరణ పేరుతో విభజన చిచ్చుకు కుట్ర పన్నుతున్నారు
- 3 గంటల కరెంటు కావాలా... 3 పంటల బిఆర్ ఎస్ కావాలా.... ప్రజలు తేల్చుకోవాలి
- ప్రజలను గోల్ మాల్ చేయడానికి మన ముందుకు వస్తున్నారు
- ఎన్నికలు వచ్చినయంటే చాలు...వలస పక్షుల్లా వాలిపోతారు
- అలా వచ్చి... ఇలా వెళ్ళే వాళ్ళకు ప్రజలు తగిన బుద్ధిచెప్పాలి. తరిమి కొట్టాలి
- ప్రజలను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడే సిఎం కెసిఆర్కు మద్దతుగా నిలవాలి
- బిఆర్ ఎస్ ను గెలిపించుకోవాలి. మన భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలి
- కుసుమ జగదీష్ కుటుంబ సభ్యులకు నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ కోటి యాభై లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.
- పార్టీ వారికి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.

**మంత్రి సత్యవతి రాథోడ్ కామెంట్స్**

- వచ్చే ఎన్నికల్లో ములుగు గడ్డపై బీ ఆర్ ఎస్ జెండా ఎగరడం ఖాయం.
- దేశ చరిత్రలో మొదటి సారి
- రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు మొత్తం 119 నియోజకవర్గాలకుగాను 115 నియోజకవర్గాలకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించి ముఖ్యమంత్రి కేసీఆర్ చరిత్ర సృష్టించారు.
- పట్టుమని పదిమంది అభ్యర్థులను ప్రకటించలేని పరిస్థితులు బిజెపి, కాంగ్రెస్ లో ఉన్నాయి.
- బీఆర్ఎస్ పార్టీని నమ్ముకుని పనిచేసే నాయకులకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది.
- కుసుమ జగదీష్ కుటుంబ సభ్యులకు నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ కోటి యాభై లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.
- పార్టీ వారికి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.
- ఉమ్మడి రాష్ట్రంలో ఎంతో వెనుకబడిన ములుగు ప్రాంతం గడిచిన నాలుగేళ్లలో ఎవరూ ఊహించని రీతిలో అభివృద్ధి చెందింది.
- సీఎం కేసీఆర్ ములుగును జిల్లా ప్రకటించి అన్ని విధాల అభివృద్ధి చేశారు.
- ఆది దేవత, మొదటి మొక్కల తల్లి గట్టమ్మ దేవాలయం దిక్సూచిగా ప్రభుత్వ కార్యాయాలు నిర్మాణం అవుతున్నాయి.
- ఇప్పటికే కోట్లాది రూపాయలతో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణం అయ్యాయి.
- 65 కోట్ల తో కలెక్టరేట్, 100 కోట్ల తో మెడికల్ కాలేజీని నిర్మించుకోబోతున్నాం, ప్రభుత్వ ఆస్పత్రిని టీచింగ్ ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేసుకున్నాము.
- వరద ప్రభావిత ప్రాంతాలకు అండగా నిలిచాము.
- ములుగు నియోజకవర్గ ప్రజలు
- గతంలో ఎమ్మెల్యే అభ్యర్థి విషయంలో జరిగిన పొరపాటును తెలుసుకుని పార్లమెంట్ ఎన్నికల్లో మాలోత్ కవితను భారీ మెజారిటీతో గెలిపించారు.
- ఇప్పుడు ప్రతి నాయకులు, కార్యకర్తలు, తామే పోటీ చేస్తున్నా విధంగా పని చేస్తూ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజారిటీతో గెలిపించాలి.
- పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న విధంగా కాంగ్రెస్ పరిస్థితి ఉంది.
- ఎస్సీ వర్గీకరణ పేరుతో కాంగ్రెస్ రాజకీయ కుట్రలు చేస్తుంది.
- ఆ కుట్రలో దళితులు పడి మోసపోవద్దు.
- దళిత, గిరిజనుల కోసం పనిచేస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం.
- తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుంది.
- ఇన్ని రోజులు పాలించిన కాంగ్రెస్ పార్టీ దళితులకు ఏమి చేసింది. ఇప్పుడు ఎన్నికల్లో ఏమి చేస్తారు.
- కర్ణాటక రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిని కుంటి సాకుగా చెప్తూ ఉచిత పథకాలను ఎత్తి వేసింది.
- కాంగ్రెస్ బిజెపిలక ఇక్కడ కనీసం ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు.
- కుల సంఘాల ను ఆదరిస్తుంది కేసీఆర్ సర్కార్.
- సమ్మక్క సారలమ్మ పేర్లు పలికే అర్హత కాంగ్రెస్ కు లేదు.
- రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రతి ఏడాది 100 కోట్ల తో సమ్మక్క సారక్క జాతర బ్రహ్మాండంగా చేస్తున్నాము.
- ప్రచార ఆర్భాటాలు తప్ప బీజేపీ కాంగ్రెస్ లు చేసింది ఏమి లేదు.
- ములుగు అభివృద్ధి బీ ఆర్ ఎస్ తోనే సాధ్యం.
- ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత, జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వీ. ప్రకాశ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మాడుగుల రమేష్, బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడేనాగ జ్యోతి, బీఆర్ ఎస్ రాష్ట ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, జడ్పీ చైర్మన్ లు సుధీర్ బాబు, పాగాల సంపత్, ఎంపీపీలు జడ్పిటిసిలు మండల పార్టీ అధ్యక్షులు మరియు బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# వినియోగదారుల సమాచార కేంద్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుధాకర్



**ఆగస్ట్ 28 తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**వినియోగదారుల సమాచార కేంద్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తొర్రూరుకు చెందిన వింజమూరి సుధాకర్ నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం మహబూబా జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. తాజాగా హైదరాబాదులో ఆయా జిల్లాలకు చెందిన డిసిఐసి కమిటీ ప్రతినిధులతో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు.
రాష్ట్ర అధ్యక్షునిగా మాయావర్ రాజేశ్వర్ ( నిజామాబాద్), రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వింజమూరి సుధాకర్ ( మహబూబాబాద్), రాష్ట్ర ఉపాధ్యక్షులుగా (ప్రొఫెసర్ రతన్ సింగ్ హనుమకొండ), బాల లింగయ్య (మహబూబ్ నగర్), సహాయ కార్యదర్శిగా పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (సూర్యాపేట) , కోశాధికారిగా చింతమళ్ళ గురువయ్య (నల్గొండ), కార్యనిర్వాహక కార్యదర్శిగా లక్ష్మణ్ కుమార్, (కరీంనగర్) కార్యవర్గ సభ్యులుగా వెంకటేశ్ (మెదక్), దీక్షితులు (రంగారెడ్డి), చిక్కిల్లి మధు బాబు (మేడ్చల్ మల్కాజ్ గిరి), బి సువర్ణ (కామారెడ్డి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ మాట్లాడుతూ....
సేవా లోపాలు, వస్తువుల కొనుగోళ్లలో తలెత్తే సమస్యలను వినియోగదారుల సమాచార కేంద్రం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. స్వతంత్ర ప్రతిపత్తి జ్యుడీషియల్ అధికారాలు కలిగిన వినియోగదారుల సమాచార కేంద్రం బాధ్యులకు జిల్లాల్లో తలెత్తుతున్న ఇబ్బందులను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. కార్యాలయ సిబ్బందిని నియమించడంతోపాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు పలు రాష్ట్రాల్లో వినియోగదారుల సమాచార కేంద్రం బాధ్యులకు అక్కడి ప్రభుత్వాలు సముచిత గౌరవం కల్పిస్తున్నాయని, తెలంగాణ ప్రభుత్వం డీసీఐసీ లకు ప్రాధాన్యమి ఇవ్వాలని కోరారు.

## ఉత్తమ సేవ అవార్డు అందుకున్న కొండ యాకన్న గౌడ్




**ఆగస్ట్ 28 తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**నేషనల్ హ్యూమన్ రైట్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల పంపిణి కార్యక్రమంలో భాగంగా రెండోసారి వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొండ యాకన్న గౌడ్ ఉత్తమ సేవ అవార్డు వరించింది. సోమవారం రోజున హైదరాబాద్ బాబు జగ్జీవన్ రావ్ ఆడిటోరియంలో జరిగిన జాతీయ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామంలో ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ మిట్టకోల వెంకటరమణారావు మరియు కేయూ మాజీ ప్రొఫెసర్ విజయ్ బాబు గార్ల చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకోవడం జరిగింది, ఈ సందర్భంగా కొండ యాకన్న మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా వెంకటాపురం గ్రామంలోని దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నిరుపేదలకు బియ్యం పంపిణీ, కరొన సమయంలో ఎంతోమందికి నిత్యవసర వస్తువులు, అందించడం జరిగిందని. ఇక ముందు కూడా అందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తాను అని ఈరోజు ఈ అవార్డు రావడానికి సహకరించిన దాతలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో స్టేట్ ట్రెజరీ నవీన్, తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు పల్లెర్ల రమేష్, తోరూర్ మండల అధ్యక్షులు కొండ్లే ఉమేష్, రాష్ట్ర ఎన్విరాన్మెంట్ అధ్యక్షులు మహేష్, వివిధ జిల్లాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి.




**మహబూబాబాద్.శుభ తెలంగాణ :**గూడూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్ యు ఆధ్వర్యంలో పాఠశాల ప్రధాన ద్వారం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం పిడిఎస్యు గూడూరు మండల కన్వీనర్ బానోతు బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి మధు మాట్లాడుతూ బంగారు తెలంగాణ అంటూ కనీసం బాల బాలికలకు బాత్రూం కూడా కట్టలేనంత దీనస్థితిలో విద్యా వ్యవస్థను టిఆర్ఎస్ ప్రభుత్వం సర్వ నాశనం చేసిందని ఎద్దేవా చేశారు తక్షణమే బాల బాలికలకు అనుగుణంగా టాయిలెట్స్ నిర్మించాలని అలాగే విద్యార్థుల సంఖ్య కనుగుణంగా మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే పాఠశాల ఆవరణంలోని చెత్తాచెదారాన్ని తొలగించి విద్యార్థుల మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే విధంగా ఆటస్థలంగా మార్చాలని ఉన్నత అధికారులను కోరారు.అలాగే మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం అమలు చేయాలని, మధ్యాహ్న భోజన వర్కర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. పై సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే విద్యార్థుల పక్షాన పిడిఎస్ యు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళనలకు పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా నాయకులు విజయ్, మండల నాయకులు రాహుల్ సుష్మాన్త్, సందీప్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు పింఛన్లు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ.

- సీఎం కేసీఆర్ గారు దేశాలలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు.
- పెరిగిన సంపద పేద ప్రజలకు పంచాలనేదే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యం.
- జిల్లాలోని 9 మండలాలోని 4115 మంది వికలాంగులకు నూతన పెన్షన్ 4016.
- పేద ప్రజలు సంతోషంగా ఉండాలని దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా పింఛన్లు అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ
- తొమ్మిదేండ్లకాలంలో మైనార్టీల సంక్షేమం కోసం 15 వేల కోట్లు ఖర్చు చేసింది.
- మైనార్టీ కోసం 2023-24 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ సర్కారు బడ్జెట్‌లో 2,200 కోట్ల నిధులు ఖర్చు చేస్తుంది.
- మంత్రి సత్యవతి రాథోడ్



**ఆగస్ట్ 28 తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ** :అభివృద్ధి, సంక్షేమంలో ఎక్కడా ఎలాంటి వివక్ష లేకుండా సీఎం కేసీఆర్ సుపరిపాలన అందిస్తున్నారని, ఆర్థికంగా వెనుకబడిన బలహీన వర్గాల, మైనార్టీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష సాయం పథకాలు ప్రవేశపెట్టారని ఈ పథకాలు నిరాటంకంగా నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని రాష్ట్ర గిరిజన, స్త్రీ – శిశు సంక్షేమ శాఖల మంత్రి వర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు వెలుగులు నింపుతున్నారని మంత్రి పేర్కొన్నారు. సోమవారం జిల్లాలోని గిరిజన భవనంలో ఏర్పాటు చేసిన జిల్లాలోని వికలాంగుల ఆసరా పించన్ల పంపిణి కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్యఅతిధిగా పాల్గొని లబ్ది దారులకు చెక్కులను పంపిణీ చేసారు. ఈసందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ గారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ప్రజల మనస్సు నిండ, కడుపునిండా వచ్చే నవ్వులే రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి దీవెనలని అన్నారు. అన్ని అవయవాలు పనిచేసిన వక్రబుద్ధితో ఉన్నవారే అసలైన దివ్యాంగులని, ఎటువంటి కల్మషం లేకపోయిన విధివశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారు దైవసమానులని, వారు సమాజంలో చులకన భావానికి గురికాకుండ, సగౌరవంతో బ్రతకాలని వికలాంగులను అక్కున చేర్చుకుని రూపాయలు 4016 లను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు.

జిల్లాలోని 9 మండలాల్లో 39893మందికి పించన్లను అందించగా, అందులో 4115 వికలాంగులు ఉన్నారన్నారు. 4115 మంది వికలాంగులకు రూపాయలు 4016 చొప్పున 1,65,25,840 రూపాయలను పించన్ల రూపంలో అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సంపద పెరిగిందని పెరిగిన సంపదను పేదలకు పంచాలని లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు పరుస్తున్నారని అన్నారు. స్వతంత్ర్యం వచ్చిన తరువాత కూడా తెలంగాణలోని సంపద ఎత్తుకుపోవడంతో సరిపడా నీళ్ళు, కరెంటు లేక అరిగోసల పద్దరోజులను గడిపామన్నారు. సరైన ఉపాది లేక ఉన్న ఊళ్లను వదిలి వలసలు పోయి బ్రతికే దుస్థితిలో తెలంగాణ ప్రాంతం ఉండేదని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పూర్వం వికలాంగులను సమాజం, ప్రజాప్రతినిధులు చులకన బావంతో చూసే వారని, వారికి 50 రూపాయల నుండి 200 వరకు ఎటుచాలని పించను మాత్రమే ఇచ్చేవని తెలిపారు. కొత్తగా ఎవరికైన పించను కావాలంటే, ఎవరైన చనిపోతే వారిస్థానంలో కొత్తపించను ఇచ్చే స్థితి నెలకొందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవర్భావం తరువాత రాష్ట్రంలో పెరిగిన సంపద తిరిగి పేదలకే దక్కాలని రూపాయలు 2000 పించను అందించుకోవడం జరిగిందని అన్నారు. ఇటీవల వికలాంగుల పించనును 4016 లకు పెంచుకోవడం మాత్రమే కాకుండా జూలై మాసం నుండి బ్యాంకు ఖాతాల్లో పించను సోమ్మును జమచేయడం కూడా జరిగిందని తెలిపారు.

రాష్ట్ర ముఖ్య మంత్రి గారు ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజల అవసరాలకు తగిన విధంగా పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రజలు కొరక ముందే వివిధ కులాలకు సంబందించిన పథకాలను వారికీ చేకూర్చే విదంగా ప్రవేశపెటడం జరిగిందని అన్నారు.ముఖ్యమంత్రి దళితులకు దళిత బంధు, బీసీలకు బీసీ బందు, మైనార్టీలకు మైనార్టీ బందు, ఇంటిస్థలం ఉన్నవారికి గృహలక్ష్మి పథకం ద్వారా మూడు లక్షల రూపాయలను అందిస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు.

వితంతువులకు,వికలాంగులకు, వృద్ధులకు, నెల నెల పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వం మన రాష్ట్ర ప్రభుత్వం అని ఉన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ప్రజలకు ఏవైతే అవసరాలు ఉంటాయో వాటిని గుర్తించి వారు నిత్యజీవితంలో అభివృద్ధి చెందే విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారనిఅన్నారు. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

దళిత బంధు ద్వారా దళిత జీవితాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి అదే బాటలో బీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు మైనారిటీ సోదరులను సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కాంగ్రెస్ బీజేపీ లు అవసరానికో అబద్ధం, రాష్ట్రానికో సిద్ధాంతంతో ముందుకు దళిత, గిరిజనులను వంచించే యత్నం చేస్తున్నారని మంత్రి విమర్శించారు. కన్న తల్లికి అన్నం పెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు చేయిస్తా అన్నట్టు కాంగ్రెస్ తీరు ఉందని , ఇక్కడ అభివృద్ధి చేస్తాం అని చెప్పాడంకాదు ముందు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మీరు చేసిన అభివృద్ధిని ముందు చూపాలని సూటిగా ప్రశ్నించారు.

అనంతరం మంత్రి సత్యవతి రాథోడ్ గారు 26 మంది లబ్ధిదారులకు మైనార్టీ బందు 26 లక్షల చెక్కుల పంపిణీ చేశారు. ఇ శ్రమ్ కార్డులో పేరు నమోదై శిక్షణ పొందిన మహిళలకు %చీూజ% అకాడమీ వారి సౌజన్యంతో 48 మంది మహిళలకు కుట్టు మిషన్ ల పంపిణీ చేశారు.జిల్లా యువజన క్రీడల శాఖ అధ్వర్యంలో టీషర్ట్ ల ను పంపిణీ చేశారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు టేబుల్ పుస్తకాలను అందించారు. ప్రభుత్వ సర్వీసులో మరణించిన కుటుంబాలలోని వారసులకు 11 మంది జూనియర్ అసిస్టెంట్స్ కు కారుణ్య నియామకాలు ఉత్తర్వులను అందచేశారు. అంగన్‌వాడీ టీచర్లకు కిట్లను అందచేశారు. వికలాంగుల ఆర్థిక పునరావాస పథకం రుణాలు 14 మంది పిడబ్ల్యుడి సభ్యులకు 9.50 లక్షలను అందచేశారు .

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఎ పి.ఓ. అంకిత్, ఓఎస్ డి అశోక్ కుమార్, జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి, రెడ్ కో ఛైర్మన్ సతీష్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ గోవింద్ నాయక్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య, డి ఆర్ డి ఓ నాగపద్మజా, ఎంపీపిలు, జెడ్పీటిసి లు, ఎంపీటిసి లు, క్షోప్షన్ మెంబర్లు, సంబంధిత అధికారులు, వికలాంగులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# జానయ్య యాదవ్ పై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

- భారత యాదవ సమితి మండల కన్వీనర్ వల్లపు యుగేందర్ యాదవ్

**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ** :ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంసీ చైర్మన్ ఒట్టే జానయ్య యాదవ్ పై మంత్రి జగదీశ్వర్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని భారత యాదవ సమితి (బివైఎస్) తొర్రూరు మండల కన్వీనర్ వల్లపు యుగేందర్ యాదవ్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...బీసీ బిడ్డ ప్రజాబలంతో రాజకీయంగా ఎదుగుతుంటే కావాలనే



అగ్రవర్ణ రాజకీయ నాయకులు కుటిల రాజకీయాలతో

అణగదొక్కాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో జానయ్య ఎదుగుదలను వాడుకొని అనేక ఇబ్బందులకు గురి చేసి కేసులు బనాయించడం సిగ్గుచేటన్నారు. తక్షణమే జానయ్యపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, లేని పక్షంలో యాదవులందరం ఏకమై సూర్యాపేటలో మిమ్మల్ని గెలవనివ్వకుండా బీసీల దమ్మెందో చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మురళి యాదవ్, లింగన్న, శ్రీకాంత్, లోకేష్, మణి, సాగర్, ఈశ్వర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కి.శే.కుసుమ జగదీష్ కుటుంబానికి బీఆర్ ఎస్ పార్టీ కోటి యాభై లక్షల ఆర్థిక సాయం





**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ** :ములుగుజిల్లా మల్లంపల్లి మాజీ జెడ్పి చైర్మన్ కి,శే, కుసుమ జగదీశ్ చిత్రపటానికి రాష్ట్ర గిరిజన, స్త్రీ –శిశు సంక్షేమ శాఖల మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ గారు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వీ. ప్రకాశ్, పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత పూల మాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పంపించిన ఒక కోటి 50 లక్షల చెక్కును కి.శే. జగదీష్ కుటుంబ సభ్యులకు మంత్రి అందజేశారు. విద్యార్థులు చదువులతో పాటు వారి కుటుంబానికి పార్టీ తరపున అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడేనాగ జ్యోతి, రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి, భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకటరావు, మరియు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ లోకి చేరిన గ్రామాల, తండాల వాసుల చేరికలు

- పోలేపల్లి, కొరిపెల్లి, పెద్ద మంగ్యా తండా నుంచి భారీగా చేరికలు
- గులాబీ కండువాలు కప్పి బిఆర్ ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ** :పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ ఎస్ లోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. కాంగ్రెస్‌కు చెందిన పలువురు నాయకులు బిఆర్ ఎస్ లో చేరుతున్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేతృత్వంలో వారంతా పని చేస్తూ, వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పని చేస్తామని ప్రతిన బూనుతున్నారు. తాజాగా, పాలకుర్తి నియోజకవర్గం పెద్ద వంగర మండలం కొరిపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు డోనాల కరుణాకర్, ఎర్ర నర్సయ్యలతోపాటు, తొర్రూరు మండలం పెద మంగ్యా తండా లో వార్డ్ మెంబెర్ జాటోత్ దేవా, జాటోత్ జితేందర్, జాటోత్ నిమ్మ, జాటోత్ నారాయణ, జాటోత్ హేమని, జాటోత్ నంద లు కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి, బిఆర్ ఎస్ పార్టీ లో చేరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి స్వగ్రామం వరంగల్ జిల్లా పర్వతగిరిలో జరిగిన ఓ కార్యక్రమంలో వాళ్ళంతా మంత్రి నాయకత్వంలో పని చేస్తామని ప్రతిన బూనారు. వారికి గులాబీ కండువాలు కప్పి బిఆర్ ఎస్ పార్టీలోకి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆహ్వానించారు.

**పోలేపల్లి నుంచి...**

అలాగే తొర్రూరు మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన 15 కాంగ్రెస్ కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరాయి. పర్వతగిరిలో మంత్రి సమక్షంలో వాళ్ళంతా చేరారు. ఆ గ్రామానికి చెందిన తండా సోమయ్య, తండా కిష్టయ్య. తండా రామస్వామి, నామాల ముత్తయ్య. బేతమల్ల వెంకటయ్య, ఏనుగంటి యాకయ్య, ధారావత్ రవి, పూజారి భిక్షం, తండా వెంకన్న, ధరావత్ శీను, ఏనుగంటి రమేష్, పందుల వెంకటయ్య, పందుల పకీరు, పందుల వెంకన్నతదితరుల కుటుంబాల వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ చేరికలకు మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, రామ సహాయం కిషోర్ రెడ్డి, కాకిరాల హరిప్రసాద్, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటిసి మంగళ పల్లి శ్రీనివాస్, గ్రాగ పార్టీ అధ్యక్షుడు గజ్జి యాకయ్య, సర్పంచ్ పందుల యాకయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ అంకూస్, మండల నాయకులు పులి వెంకన్న, ధరావత్ భాస్కర్, పులి సతీష్ లు ఈ చేరికలకు ఆధ్వర్యం వహించారు.



పార్టీలో వారికి సముచిత గౌరవం కల్పిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి పాటు పడాలని సూచించారు. కాగా, తాము రాష్ట్రంలో సిఎం కెసిఆర్, నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై బిఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో పార్టీ విజయానికి పని చేస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఆయా మండలాల బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు, గ్రామ నాయకులు, ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా కృషి

- ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుధాకర్ రావు



**(తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ** :ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య అందేలా కృషి చేస్తానని ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరు గొమ్ముల సుధాకర్ రావు అన్నారు.ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ చైర్మన్ గా నియమితులైన డాక్టర్ సుధాకర్ రావును సోమవారం డివిజన్ కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు, పట్టణవాసులు,ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు.

అనుభవం,వైద్యంపై పరిజ్ఞానం ఉన్న డాక్టర్ సుధాకర్ రావు లాంటి వ్యక్తికి ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించడం గర్వకారణమని ధరావత్ విమల అభిప్రాయపడ్డారు.ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్ రావు మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ గా సీఎం కేసీఆర్ నియమించడం గర్వకారణంగా భావిస్తున్నానని,సరైన సమయంలో సముచిత స్థానం కల్పించారని పేర్కొన్నారు. పని చేసుకుంటూ పోతే ఎవరికైనా ఏదో ఓ సమయంలో అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయని,ఏ ఒక్క నాయకుడు అవకాశాల విషయంలో తొందరపాటు తగదన్నారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు సుధాకర్ రావు కృతజ్ఞతలు తెలిపారు.పేదలకు ఆరోగ్యశ్రీ సేవలను మరింత చేరువ చేయడం, పీహెచ్‌సీల్లో పనిచేస్తున్న వైద్యులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నుంచి పీహెచ్‌సీలను సైతం ఆరోగ్య శ్రీకి అనుసంధానించిందని,ఇది పేదలకు వరంగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ డీఓ శంకర్,ట్రస్టు ప్రతినిధి లోకేష్ లు ఉన్నారు.

# ఇస్రో శాస్త్ర వేత్తలు చేసిన కృషి అభినందనీయం

- చంద్రయాన్ ఎగ్జిబిషన్ కార్యక్రమం
- వికాస్ పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపెల్లి రమేష్ తొర్రూర్,



**(తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ** :ఇస్రో శాస్త్ర వేత్తలు చేసిన కృషి అభినందనీయమని వికాస్ పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపెల్లి రమేష్ అన్నారు.సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక వికాస్ పాఠశాలలో చంద్రయాన్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వికాస్ పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపెల్లి రమేష్ పాల్గొని స్కూల్ విద్యార్థులకు చంద్రయాన్ 3 కి సంబంధించిన అనేక రకాల రాకెట్ పేలోడ్, ల్యాండర్ రోవర్ కి సంబంధించిన వివిధ నమూనాలను ప్రదర్శించారు. అలాగే వర్కింగ్ మోడల్స్ ని ఉపయోగించి చంద్రయన్ 3 ఎలా పనిచేస్తుందో దానివల్ల కలిగిన లాభాలను శాస్త్రవేత్తల కృషిని కొనియాడారు.అనేక చార్ట్ వర్కులను ప్రదర్శించారు.

ఈ సందర్భంగా తళ్ళపెల్లి రమేష్ మాట్లాడుతూ.... భారత దేశ చరిత్ర ప్రపంచ దేశాలకి ఉన్నతిగా తెలిసిందని అన్నారు.ఈ క్రమానికి ఇస్రో సైంటిస్ట్ కొండం వంశీ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి చంద్రయాన్ 3కి సంబంధించిన అనేక అంశాలను చర్చించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ విజయ్ భాస్కర్, ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ నాగరాజు, జగన్, నాగశ్రీ, ఉపాధ్యాయులు విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

- అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఆజాద్ చంద్రశేఖర్



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ** :ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని అమ్మాపురం ప్రాథమిక పాఠశాలను అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఆజాద్ చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరిశీలించి, సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహబూబాబాద్ జిల్లాలోనే అతిపెద్ద అమ్మాపురం పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు–మనబడి కార్యక్రమంతో అనేక సౌకర్యాలతో పాఠశాల రూపురేఖలు మారాయని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, సన్న బియ్యంతో మధ్యాహ్నం భోజనం, రాగి జావ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

05 శుభ తెలంగాణ TELTEL/2017/72695 ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక | మంగళవారం | మేడ్చల్ 29 ఆగస్టు 2023 www.subhatelangana.in



## QUEST రీజియన్ కోఆర్డినేటర్ గా రాయిపెల్లి యాకయ్య

SVDG చంద్రశేఖర్ ఆర్య




తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ : QUEST రీజియన్ కోఆర్డినేటర్ గా లయన్ రాయి పెల్లి యాకయ్యను నియమించినట్లు %ూఎఐ+% లయన్ చంద్రశేఖర్ ఆర్య తెలిపారు స్థానిక లయన్స్ భవన్ లో జరిగిన లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చంద్రశేఖర్ ఆర్య గారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో లయనిజం ను వ్యాప్తి చేస్తున్న పెద్దలు పూర్వ గవర్నర్లు లయన్ లక్ష్మీనరసింహారావు గారల సూచన మేరకు గతంలో టీచర్స్ క్లబ్ అధ్యక్షునిగా చేసిన సేవలుమరియు ఉపాధ్యాయుడిగా విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్నటువంటి విద్యాబోధనను ఉపాధ్యాయ సంఘ నాయకుడిగా ఉపాధ్యాయులకు అందిస్తున్నటువంటి సేవలు సామాజిక సేవకుడిగా సమాజంలో వివిధ కార్యక్రమాల్లో చేసిన విశిష్టమైన సేవలకు గుర్తింపుగా రాబోయే సంవత్సర కాలంలో ముఖ్యంగా 8,9,10 వ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులలోలి
ఎథిక్స్ ని నైతిక విలువలని పెంపొందించడానికి యాకయ్య గారిని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు

ఈ సందర్భంగా పూర్వ గవర్నర్లు రాజేందర్ రెడ్డి గారు యాకయ్య గారికి స్వయంగా పిన్ ప్రధానం చేశారు రాజేందర్ రెడ్డి గారితో పాటు లక్ష్మీ నరసింహారావు మరియు రీజియన్ చైర్మన్ శారద మేడం గారు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ లక్ష్యాల మేరకు ప్రస్తుత జిల్లా గవర్నర్ ఎన్ వి రావు గారి సూచనల మేరకు ఈ రీజియన్ లో %ుఖజుూ% ప్రోగ్రాం రీజియన్ కోఆర్డినేటర్ గా రాయి పెల్లి యాకయ్యను నియమించినట్లు వారు అన్నారు ఈ సందర్భంగా యాకయ్యను వారు అభినందించారు రీజియన్ కోఆర్డినేటర్ గా ఎంపికైన లయన్ రాయిపల్లి యాకయ్య గారు మాట్లాడుతూ గత సంవత్సరం టీచర్స్ క్లబ్ అధ్యక్షుడిగా చేసిన సేవలకు మరియు ఉపాధ్యాయుడిగా వ్యక్తిగతంగా సమాజంలో అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ రీజియన్ %ుఖజుూ% కోఆర్డినేటర్ గా అవకాశం కల్పించినందుకు గవర్నర్ ఎన్ వి రావు ,ఎస్ వి డి జి చంద్రశేఖర్ ఆర్య గారికి పూర్వ గవర్నర్లు డాక్టర్ రాజేందర్ రెడ్డి లక్ష్మీనరసింహారావు రీజియన్ చైర్ పర్సన్ శారద మేడం జోన్ చైర్మన్ నాగవాణి గారికి పూర్వ రీజియన్ చైర్మన్ రేగురి వెంకన్న పూర్వ జోన్ చైర్మన్ వెంకటేశ్వర్లు గారికి ప్రత్యేకంగా టీచర్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ ఉపేందర్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు కోఆర్డినేటర్ గా తనపై బాధ్యత మరింత పెరిగిందని అన్నారు పెద్దల యొక్క నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన వంతు కర్తవ్యాన్ని నెరవేరుస్తానని విద్యార్థులలో ఎథిక్స్ మరియు నైతిక విలువలు పెంపొందించే ప్రయత్నం చేస్తానని అన్నారు ఈ సందర్భంగా రాయి పెల్లి యాకయ్య గారిని టీచర్స్ క్లబ్ ప్రెసిడెంట్ వినోద్ రెడ్డి ప్రధాన కార్యదర్శి చింతల సురేష్ కోశాధికారి వెళి దే సురేష్ కుమార్ జిల్లా లయన్ పెద్దలు నరహరి సుధాకర్ రెడ్డి గారు వెంకట రమణారెడ్డి గారు వనం గోపాలరావు గారు డాక్టర్ పి కిరణ్ కుమార్ గారు రేగురి వెంకన్న గారు ప్రసాద్ గారు కృష్ణ జీవన్ బజాజ్ గారు ప్రమోద్ కుమార్ గారు సతీష్ రెడ్డి గారు సారధి వెంకన్న గారు చింతా రామయ్య గారు తోట రమేష్ ఇల్లెందుల శ్రీనివాస్ పులి ముత్తిలింగం కొలుపుల శ్రీనివాస్ కొలుపుల వీరన్న బుచ్చిరామయ్య కిషన్ నాయక్ తో పాటు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు

## ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం: గూడూరు నారాయణరెడ్డి



**వలిగొండ శుభ తెలంగాణ :**వలిగొండ మండల కేంద్రంలోని శివ సాయి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రభుత్వాన్ని, స్థానిక ఎమ్మెల్యే ను ప్రశ్నించారు, ముఖ్యంగా మండలంలోని వివిధ గ్రామాల మధ్య అస్త వ్యస్తంగ గా వున్న రోడ్ ల గురించి, మండలంలో పేదలకు మంజూరు కాని డబుల్ బెడ్రూమ్ల గురించి, %దీ.జ% బందు, దళిత బందు గురించి, మరియు మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న కోతుల బెడద గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగింది. ప్రభుత్వం ఇకనైనా మొద్దు నిద్ర వీడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో %దీ జీ్గా% మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్ గారు, పోలు నాగయ్య గౌడ్ గారు, శ్రీనివాస్ గారు, అమరేందర్ గారు, సంతోష్ గారు, నరేష్, వెంకటేష్, శివ, సందీప్, మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఎస్కే పాటిల్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల్ ధర్మాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఎస్కే పటేల్ తండ్రి మడేప్పపాటిల్ గత వారం రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందారు, విషయాన్ని తెలుసుకున్న ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సోమవారం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, కొద్దిసేపు మౌనం పాటించి మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బస్వరాజ్ పటేల్, జడ్పిటిసి మల్లికార్జున్ పటేల్, ఉమాకాంత్ పటేల్, ఆత్మ కమిటీ చైర్మన్ విట్టల్, వరం వైస్ ప్రెసిడెంట్ తుకారం, యూత్ అధ్యక్షులు అంజి, ధర్మపూర్ గ్రామ అధ్యక్షుడు హనుమంతరావు, వివిధ గ్రామ ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రేపటి మహా ధర్నాను ముదిరాజులంతా భారీగా తరలిరావాలి...



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :**బిఆర్ఎస్ పార్టీ పాలనలో ముదిరాజు లకు జరుగుతున్నా అవమానాలు, అన్యాయలతో పాటు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్లలో కేటాయింపులో రాష్ట్రంలో 60లక్షలు ఓటర్లు ఉన్న ముదిరాజులకు ఒక్క ఎమ్మెల్యే టికెట్ కూడా కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ రేపు ఉదయం 9 గంటలకు గండిమైసమ్మ చౌరస్తాలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నా కార్యక్రమానికి ముదిరాజులదరు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు చిన్నంగి వెంకటేశం ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం గండి మైసమ్మ లో ముదిరాజ్ మహాసభ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కోర్వి రాము ముదిరాజ్, జిల్లా యువత ప్రధాన కార్యదర్శి ఎంబరి ఆంజనేయులు ముదిరాజ్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సుంకరి సాయి ప్రతాప్ ముదిరాజ్, ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, ముదిరాజ్ సంఘం దుండిగల్ గ్రామ అధ్యక్షులు పిట్ల సత్యనారాయణ, సారెగూడెం అధ్యక్షులు కర్రోళ్ల సత్యనారాయణ, దూలపల్లి అధ్యక్షులు మాస్కురి సాయిబాబా, బౌరంపేట్ అధ్యక్షులు మన్నే బాలరాజు, కొంపల్లి మున్సిపాలిటీ నాయకులు ఆంజనేయులు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు నందిగామ సత్యనారాయణ, దుండిగల్ మున్సిపాలిటీ నాయకులు కొల్తూరి మల్లేష్ ముదిరాజ్, డి. పోచంపల్లి అధ్యక్షులు తలారి యాదగిరి ముదిరాజ్, నాయకులు పోతారం మల్లేష్, డి. పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

**(మోత్కూరు శుభ తెలంగాణ :** రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ మోత్కూరు సంఘమును యాదాద్రి జిల్లా కో-ఆపరేటివ్ చీఫ్ ఆడిటర్ ప్రవీణ్ కుమార్ గారు సంఘం బ్యాంక్ బ్యాలెన్స్ రసీదులు ,నగదు పుస్తకాలు ,అమ్మకాల పట్టిక ,%వీజ% రిజల్యూషన్, %+ఎ% రిజల్యూషన్ ,సిస్టమ్ దే బుక్, ఉద్యోగుల హాజరు పట్టిక మరియు పాలక వర్గం హాజరు పట్టికను ఆకస్మికంగా తనిఖీ చేసి 2022-23 సంవత్సరమునకు సంబందించిన టెస్ట్ ఆడిట్ ను నిర్వహించారు. రికార్డులను పరిశీలించిన అనంతరం సంతృప్తి చెంది సంఘ అధ్యక్షులు కంచర్ల అశోక్ రెడ్డి గారిని అభినందించారు వారి వెంట అసిస్టెంట్ రిజిస్టర్ బి శ్రీనివాస్ గారు సంఘ కార్యదర్శి కే వరలక్ష్మి మరియు సంఘ సిబ్బంది పాల్గొన్నారుతు సేవా సహకార సంఘం లిమిటెడ్ మోత్కూరు సంఘమును యాదాద్రి జిల్లా కో-ఆపరేటివ్ చీఫ్ ఆడిటర్ ప్రవీణ్ కుమార్ గారు సంఘం బ్యాంక్ బ్యాలెన్స్ రసీదులు ,నగదు పుస్తకాలు ,అమ్మకాల పట్టిక ,%వీజ% రిజల్యూషన్, %+ఎ% రిజల్యూషన్ ,సిస్టమ్ దే బుక్, ఉద్యోగుల హాజరు పట్టిక మరియు పాలక వర్గం హాజరు పట్టికను ఆకస్మికంగా తనిఖీ చేసి



2022-23 సంవత్సరమునకు సంబందించిన టెస్ట్ ఆడిట్ ను నిర్వహించారు. రికార్డులను పరిశీలించిన అనంతరం సంతృప్తి చెంది సంఘ అధ్యక్షులు కంచర్ల అశోక్ రెడ్డి గారిని అభినందించారు వారి వెంట అసిస్టెంట్ రిజిస్టర్ బి శ్రీనివాస్ గారు సంఘ కార్యదర్శి కే వరలక్ష్మి మరియు సంఘ సిబ్బంది పాల్గొన్నారు

## కల్తీ పెట్రోల్ కలకలం.. పెట్రోల్‌కి బదులు నీళ్లు, షాక్‌లో వాహనదారులు



**ఇబ్రహీంపట్నం శుభ తెలంగాణ :**అసలే పెట్రోల్ ధర భగ్గుమంటోంది. లీటర్ ధర సెంచరీ దాటింది. పెరిగిన ధరలతో జనాలు బెంబేలెత్తిపోతున్నారు. అయినా పెట్రోల్ కొట్టకపోతే బతుకు బండి కదలని పరిస్థితి. ఎలాగో తంటాలు పడి పెట్రోల్ కొట్టిద్దాని వెళితే అక్కడేమో%ాా% కల్తీ కలకలం రేపుతోంది. పెట్రోల్ కోసం బంక్ కి వెళితే అక్కడ పెట్రోల్ పంపు నుంచి పెట్రోల్ బదులు ప్యూర్ వాటర్ రావడంతో వాహనదారులు షాక్ తిన్నారు.
ఇబ్రహీంపట్నం మున్సిపల్ టి లోని శ్రీ ఇందు కాలేజ్ ఎదురుగా ఉన్న పవన్ హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో ఈ ఘటన జరిగింది. ఈ బంక్‌లో పెట్రోల్ పోయించుకున్న వాహనదారులు కొద్ది దూరం వెళ్లగానే వారి వాహనాలు మొరాయించాయి. బైక్ లో పెట్రోల్ ఉన్నా స్టార్ట్ కావడం లేదు. దీంతో వాహనాలు తోసుకుంటూ తిరిగి బంక్ దగ్గరికి వచ్చారు. అసలేం జరిగిందా అని ఆరా తీస్తే వారికి దిమ్మతిరిగిపోయింది. బంకులో పెట్రోల్ బదులు నీళ్లు వస్తున్నాయని, అవే తమ బండిలో పోయించుకున్నామని తెలిసి లబోదిబోమన్నారు. బంక్ యజమానిపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తంచేశారు. పెట్రోల్ బంకులో పెట్రోల్ బదులు బకెట్ల కొద్దీ స్వచ్ఛమైన నీరు వస్తోంది. ఇది కళ్లారా చూసిన వాహనదారులు కంగుతిన్నారు. పెట్రోల్ పోయమని డబ్బులిస్తే నీళ్లు పోయడం ఏంటని సీరియస్ అయ్యారు. కొద్దీ సేపు పెట్రోల్ బంక్ వద్ద ఉద్రేకత ఏర్పడింది. పెట్రోల్ బంకు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. తక్షణం పెట్రోల్ బంక్ యాజమాన్యం బంకును మూసివేశారు.

## కుసంగి గ్రామంలో సమస్యలపై పర్యటించనున్న త్రిషమ్మ



**శుభ తెలంగాణ :**టేక్మాల్ మండలంలోని కుసంగి గ్రామంలో ఉన్నటువంటి సమస్యల కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ కూతురు త్రిష దామోదర్ గారు తేదీ 30-8-2023 (బుధవారం) రోజున ఉదయం 8:00గంటలకు టేక్మాల్ మండలంలోని కుసంగి గ్రామంలో పర్యటించనున్నారు. కావున ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, %ూాజూ% డైరెక్టర్లు, వివిధ గ్రామాల సీనియర్ నాయకులు ,మండల కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ ఎస్టీ మరియు మైనార్టీ సెల్ నాయకులు, యూత్ కాంగ్రెస్ మరియు, యన్.యస్.యు.ఐ నాయకులు,దామన్న గారి అభిమానులు అందరూ పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ అన్నారు

## సమస్యలు వింటూ..దరఖాస్తులు స్వీకరించి..పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు:జిల్లా కలెక్టర్ కె.శశాంక.



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కేశశాంక ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జీవో నెంబర్ 59 వలన పేద ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని దాన్ని పునః పరిశీలించి పేదలకు ఉచితంగా రెగ్యులరైజేషన్, హక్కు పత్రాలు ఇవ్వాలని ఇట్టి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, మానసికంగా ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని, పేద ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తును సమర్పించారు.
కేసముద్రం మండలం అన్నారం గ్రామానికి చెందిన డొంకని సుగుణమ్మ వృద్ధాప్య పింఛన్ కొరకు దరఖాస్తు సమర్పించారు. కురవి మండలం తట్టుపల్లి గ్రామ సర్పంచ్ పోరెడ్డి రాంరెడ్డి సర్వే నెంబరు 01లో గల13 గుంటల భూమిని తెలంగాణ క్రీడా ప్రాంగణమునకు దానంగా ఇచ్చానని అట్టి భూమిలో కొందరు వ్యక్తులు అభ్యంతరం తెలుపుతూ క్రీడా ప్రాంగణం పని జరగనివ్వకుండా అడ్డు తగులుతున్నారని వెంటనే పరిశీలించి క్రీడా ప్రాంగణం పని జరిగేటట్లు అనుమతి ఇవ్వగలరని కోరారు.
ఈరోజు నిర్వహించిన ప్రజావాణిలో ( 110 ) దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు పరిష్కారానికై ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జడ్పీ సీఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
మంగళవారం | మేడ్చల్
29 ఆగస్టు 2023
www.subhatelangana.in



# ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ రేసులో భీమ్లాతండ నివాసి మాలోత్ ఉదయ్ సింగ్.....



- బయ్యారం ఏజెన్సీ ఏరియా నుండి టికెట్ ఆశించడం ఇదే తొలిసారి....
- ఏఐసీసీ పర్యవేక్షణలో నాలుగైదు మాసాల పాటు వివిధ రాష్టంలో శిక్షణ....
- శిక్షణలో రాహుల్ గాంధీ కోర్ టీంతో ప్రత్యక్షంగా అందుబాటులో ఉన్న మాలోత్ ఉదయ్ సింగ్...

**శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్రంలో 2023 డిసెంబర్ లో జరగబోయే సాధారణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్ రేసులో గార్ల బయ్యారం మండలానికి చెందిన భీమ్లాతండ గ్రామ నివాసి మాలోత్ ఉదయ్ సింగ్ దరఖాస్తు చేసుకున్నారు. బయ్యారం మండలంలోని ఏజెన్సీ ఏరియా వ్యక్తి టికెట్ రేసులో ఉండడం ఇదే తొలిసారి. మాలోతు ఉదయ్ సింగ్ ఏఐసీసీ పర్యవేక్షణలో జరిగే శిక్షణ కార్యక్రమంలో భాగంగా దేశంలోని వివిధ ప్రాంతాలల్లో రాష్ట్రాలలో నాలుగైదు మాసాలుగా తిరిగి శిక్షణ తీసుకున్నాడు. శిక్షణలో భాగంగా రాహుల్ గాంధీ కోర్ టీం సభ్యులతో నిత్యం అందుబాటులో ఉంటూ ప్రత్యక్షంగా పరోక్షంగా వివిధ అంశాలపై జూ మీటింగ్లలో పాల్గొంటూ తర్ఫీదు పొందాడు. మాలోత్ ఉదయ్ సింగ్ రైతు కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి
ఇల్లందు నియోజకవర్గంలోని ప్రత్యేకంగా ఏజెన్సీ ప్రాంతాలలో న్యూ డెమోక్రసీ పార్టీ ఐదు దశాబ్దాలుగా రాజకీయంగా ఏక చక్రాధిపత్యం సాగించిన పరిస్థితులలో కూడా కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ నేపథ్యం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి. ఇల్లందు నియోజకవర్గ చరిత్రలో ఇప్పటివరకు పూర్తిస్థాయి ఏజెన్సీ ఏరియా అయినా గార్ల బయ్యారం మండలలోని ఏ వ్యక్తికి ఇంతవరకు ఏ రాజకీయ పార్టీ కూడా టికెట్ ఇచ్చిన దాఖలాలు లేవు. బయ్యారం మండలంలో అడవి ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడానికి కూడా ఈ ఏరియా నుంచి ప్రజా ప్రతినిధి లేడనే భావన ప్రజల్లో బలంగా ఉంది. ఇల్లందు నియోజకవర్గ చరిత్రలో కాంగ్రెస్ పార్టీలో ఏ ఒక్క నాయకుడు జాతీయ స్థాయిలో ముఖ్య నాయకులతో సంబంధాలున్న నాయకుడు లేడు. రాహుల్ గాంధీ కోర్ టీం సభ్యులతో సంబంధాలు కలిగి ఉండే నాయకుడు ఈ ప్రాంతానికి ప్రజా ప్రతినిధి అయితే రాష్ట్ర స్థాయిలో జాతీయ స్థాయిలో ఏ ప్రాజెక్టు వచ్చిన కనీసం ఇది మా ఇల్లందు నియోజకవర్గానికి ఇవ్వండని అడిగే స్థాయి నాయకుడు మాలోత్ ఉదయ్ సింగ్ రూపంలో ఇల్లందు నియోజకవర్గానికి దొరికాడు అనే భావన ప్రజల్లో కార్యకర్తల్లో బలంగా తీసుకెళ్లే అవకాశం ఉంటుంది. ఏజెన్సీ ఏరియా చెందిన బయ్యారం మండల వాసి ఉదయ్ సింగ్ కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్ తెచ్చుకుంటే గార్ల బయ్యారం మండలాల చరిత్రలో తొలిసారిగా టికెట్ తెచ్చుకున్న వ్యక్తిగా నిలిచిపోతారు.
ఇప్పటివరకు ఇల్లందు నియోజకవర్గంలో రెండుసార్లు గెలిచిన కాంగ్రెస్ పార్టీ గెలిచిన వ్యక్తులు పార్టీలు మారిపోయారు. ఇటువంటి ప్రత్యేక పరిస్థితులలో ఐదు దశాబ్దాలుగా ఏజెన్సీ ఏరియాలో న్యూడెమోక్రసీ పార్టీ ఏక చక్రాధిపత్యం సాగించిన సమయంలో కూడా కరుడుగట్టిన కాంగ్రెస్ కుటుంబ నేపథ్యం ఉన్న వ్యక్తికి టికెట్ ఇస్తే కార్యకర్తల్లో కూడా భరోసా కల్పించవచ్చు అలాగే బయ్యారం మండల వ్యక్తికి తొలిసారిగా టికెట్ ఇచ్చినట్టు ఉంటుంది. మాలోత్ ఉదయ్ సింగ్ గెలుపు నల్లేరుపై నడకే అవుతుంది....

## ఘనంగా బోనాల జాతర,ఫలహారం బండి ఊరేగింపు ఉత్సవాలు

- టీపీసీసీ కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి

**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**ఇబ్రహీంపట్నం మండలం, మంచాల మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో బోనాల జాతర ఫలహారం బండి ఊరేగింపు ఉత్సవాలకుటీపీసీసీ కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి హాజరైనారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో, సిరిసంపదలతో ఆనందంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో బండలేమురు సర్పంచ్ మంగ శ్రీనివాస్, ఉపసర్పంచ్ కొట్టం సంతోష సత్యం, ఎంపీటీసీ మధుసూదన్ రెడ్డి , వల్లేపు వెంకటేష్, బీసీ సంఘం అధ్యక్షుడు శ్యామ్ కుమార్ గౌడ్ పొట్లచెరువు సాయిలు, ఆవుల సోములు, గోధల మోహన్ రెడ్డి, దుబ్బాక మైశయ్య, గొడ్డన్ల కృష్ణ, గొడ్డన్ల ప్రభు, ఆరురి లక్ష్మయ్య, పోట్లచేరువు, తిప్పయి గూడ సర్పంచ్ చీరాల పాండు, నగేష్, శివరాజ్ అనిల్, సత్తి, ఎండీ మైముద్, నరేష్, శంకర్, హరీష్, వెంకటేష్, పరమేష్, శ్రీను, మహేష్, కృష్ణ, సాయికిరణ్ గౌడ్, బాల్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నర్సింగ్, వార్డ్ మెంబర్ కాంటేకర్ రాహుల్, పండుగుల రాము, పండుగుల సత్యనారాయణ, ఉసిగారి మధు, శ్రీనాథ్, శ్రీకాంత్ మహిళలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

## గృహప్రవేశానికి హాజరైన మాజీ పార్లమెంట్ సభ్యుడు బూర నర్సయ్య గౌడ్



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిట్టు శ్రీశైలం బంధువైన సత్తారపు ఆంజనేయులు- శివ లీల నూతన గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ హరైనెరు. మా ఆహ్వానం మేరకు హాజరైన బూర నర్సయ్య గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షులు గొంగళ్ళ బాల మల్లేష్, రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి ఆదిభట్ల మున్సిపాలిటీ ఫోర్ లీడర్ పొట్టి రాములు, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సూర్యని అభిలాష్ రావు, బిజెపి జిల్లా నాయకులు ప్రభాకర్ దండు,గంజి వినయ్ కుమార్,గగనముని సతీష్ ముదిరాజ్, సిద్ధగొని గణేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు నాయకులు పాల్గొనడం జరిగింది.

## 7 శాతం ఉన్నా అగ్రకులాలకు డిక్లరేషన్ ఇస్తాం: ధర్మ సమాజ్ పార్టీ




**వలిగొండ శుభ తెలంగాణ :** తెలంగాణ రాష్ట్రంలో 93శాతం ఎస్సీ ఎస్టీ బీసీలను అవమానిస్తూ డిక్లరేషన్ అని బీసీ బంధువు అని దళిత బంధువు అని మహిళా డిక్లరేషన్ అని 93 శాతం ఉన్న ప్రజలందరికి అవమానిస్తున్నాయి ఈ బీఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి పార్టీలు 93 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు బిచ్చపు మెతుకులు విసిరేస్తున్నట్టుగా డిక్లరేషన్ ప్రకటిస్తా ఉన్నారు కానీ వారి వారి జెండాలు మోస్తూ జేజేలు కొడుతూ పార్టీ మొత్తాన్ని తమ భుజాల స్కందాల మీద వేసుకుంటు ఓట్లేస్తూ, టాక్సు కడుతూ సర్వం తానే నిర్వర్తిస్తున్న 93% మంది బీసీ ఎస్టీలకు మాత్రం వాళ్ల పార్టీలలో అగ్రగామి స్థానాలు మాత్రం కేటాయించడం ఎందుకు దీన్ని ధర్మసమాజ్ పార్టీ పూర్తిగా ఖండిస్తుంది వ్యతిరేకిస్తుంది అతి త్వరలో మీరు బిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి మీ రాష్ట్ర అధ్యక్ష పదవులు జిల్లా అధ్యక్ష పదవులు మండల స్థాయి పదవులన్నీ బీసీ ఎస్సీ ఎస్టీలకు కేటాయించాలి బీసీలకు వాళ్ళ జనాభా ప్రాతిపదికన 60 శాతం ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలి ముఖ్యమంత్రి పదవిని దళితులకు అప్పగించాలి రాష్ట్ర క్యాబినెట్ మొత్తాన్ని 93 శాతం మంది బీసీ ఎస్సీ ఎస్టీలతో నింపాలి తెలంగాణ బడ్జెట్లో 93% బడ్జెట్ను బీసీ ఎస్టీల సంక్షేమానికి ఉపయోగించాలి చీఫ్ సెక్రటరీ డిజిపి నుంచి మండల ఎమ్మార్వో ఐఏఎస్ ల వరకు బీసీ ఎస్సీ ఎస్టీ అధికారులను నియమించాలి ఈ పై డిమాండ్లన్నింటినీ తక్షణమే బీఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపిలో తీర్మానించి ఆమోదించకపోతే తెలంగాణలో 93% బీసీ ఎస్సీ ఎస్టీలను అవమానించినట్టుగా భావిస్తాం బిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి పార్టీలను సామాజిక అన్యాయ పార్టీలుగా ప్రకటించి దోషులుగా నిలబెడతాం ఆయా పార్టీ కార్యకర్తలను గ్రామాలలో తిరుగనీయం అని ధర్మ సమాజ్ పార్టీ వలిగొండ మండల విస్తృతస్థాయి సమీక్ష సమావేశంలో తీర్మానించడం జరిగింది ఈ సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ధర్మసమాజ్ పార్టీ కన్వీనర్ నరేందర్ మహారాజ్ నర్సింగ్ సురేష్ వలిగొండ మండల కన్వీనర్ ఎర్ర రాకేష్ కో కన్వీనర్ ప్రవీణ్ ట్రెజరర్ స్వామి శ్రీకాంత్ పరశురామ్ కిరణ్ నవీన్ నరేష్ వెంకటేష్ తదితర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పేద కుటుంబానికి అండగా నిలిచిన టీయూడబ్ల్యూజే 143



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని చింతపల్లి గూడ కు చెందిన జోగు అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులకు ఆసరాగా టీయూడబ్ల్యూజే 143 ఇబ్రహీంపట్నం అధ్యక్షులు సురమోని సత్యనారాయణ, చెరుకూరి మహేందర్ ఆర్థిక సహాయం భాగంగా 50కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సంఘం జిల్లా నాయకులు చెరుకూరి రాజు,సూరమోని సత్యనారాయణ మాట్లాడుతూ మిత్రుడు అంజి మరణం తమకు ఎంతగానో బాధాకరంగా ఉందని, కుటుంబ సభ్యులకు మేము ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఎలాంటి అవసరం ఉన్న ఆదుకుంటామని, అతని కుమారుడి విద్యాభ్యాసానికి తగిన సహాయం అందిస్తామని, కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని,మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వాడల రాజు,హనుమంతు సుదర్శన్,జోగు రవి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకుల్లారా దుష్ప్రచారాలు మానుకోండి

మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సేవాలాల్



**శుభ తెలంగాణ :** టేక్మాల్ మండల పరిధిలోని షాబాద్ గ్రామపంచాయతీ నుండి పలు తాండాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శనివారం అందోల్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీలో చేరడం అనేది అవాస్తవమని ఇలాంటి దుష్ప్రచారాలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేయడం సరికాదని షాబాద్ గ్రామపంచాయతీలోని ఏ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కూడా బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లలేరని సొంత పార్టీ నాయకులకే కండువాలు కప్పి కాంగ్రెస్ నాయకులు అని చెప్పుకోవడం సిగ్గు చేటని టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సేవాలాల్ నాయక్ ఏదేవ చేశారు మా ఎస్టిలకు పోడు భూముల పట్టాలను ఇందిరమ్మ ఇండ్లను అసెంబ్ భూమి పట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు అలాగే మండల పరిధిలో ఉన్న ప్రతి గిరిజన కాంగ్రెస్ ముద్దుబిడ్డలు ఇలాంటి దుష్ప్రచారాలను చూసి అధైర్య పడవద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులకు యువతకు భరోసానిచ్చారు రాబోయే రోజులలో ఆందోల్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం పక్కా అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజు నాయక్ ఉపాధ్యక్షులు రమేష్ నాయక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నెహ్రూ నాయక్ ఉపాధ్యక్షులు రవీందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరశురాం నాయక్ విటల్ నాయక్ రవి నిమ్లా నాయక్ వీరేశం సర్వన్ వసంత్ నవీన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## 129 డివిజన్ (సూరారం) మైనారిటీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎండీ సిరాజ్



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ సూరారం పరిధిలోని సంజయ్ గాంధీ నగర్ వాసులు ఎండీ సిరాజ్ డివిజన్ మైనారిటీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైనా సందర్బంగా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి చేతిలమిదిగా నియమిక పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, మొండి సాయి కృష్ణ, ఎండీ . లాయక్, షఫీ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే ఎమ్మెల్యే లను ఊర్లో తిరుగనీయం

ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం నాయకులు అరెస్ట్



**శుభ తెలంగాణ :**భువనగిరిలో విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న 6000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని రాస్తారోకో చేస్తుంటే పోలీసులు ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం నాయకు లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు
బీసీ విద్యార్థిని రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ %ం%సోషలిస్ట్ రాష్ట్ర నాయకుడు కూరెళ్ల మహేష్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజులు ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తుంది అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు,స్త్రైవర్లకు ఫ్లైఓవర్లకు మిషన్ భగీరథ మిషన్ కాకతీయలకు లక్షల కోట్లు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇస్తానందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుంది ప్రభుత్వం సంక్షేమ హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం తుంగలోకి దొరుకుతుంది రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్యాయం చేసింది ప్రభుత్వం మన ప్రకటించిన 115 సీట్లలో 60 శాతం ఉన్న బీసీలకు 20 శాతం సీట్లు కేటాయించడం దుర్మార్గం ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి జనాభా తమాషా ప్రకారం గా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి లేనియెడల పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం కార్యదర్శి బైరు మణికంఠ గౌడ్, జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన శంకర్,బాలాజీ నాయక్, ఈర్లపల్లి వెంకటేష్, మల్లేష్, సాగర్, రాజ్ కుమార్, సుమలత, విఘ్నేశ్వరి, శ్రీలత, వనిత, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com